
సూర్య ఆదివారం

www.suryaa.com

9.6.2024



# అబ్బురపరిచే నిర్మాణ అద్భుతాలు

# చైర్మన్‌తో ముఖాముఖి



ప్ర : పోషకాహార లోపంతో ఎటా ఎంతోమంది శిశువులు, చిన్నారులు, గర్భిణులు చనిపోతూ ఉన్నారు. నిత్యావసరాలలో ఒకటైన ఈ పోషకాహారం అందరికీ సక్రమంగా అందుతోందా అంటే అనుమానాస్పదమే...అంతులేని వైఫల్యాలు కొట్టచ్చినట్లు కనిపిస్తున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాలలోనూ ఇదే లోపం స్పష్టంగా గోచరిస్తోంది. ఈ విషయంపై పాలకులు దృష్టిపెట్టలేరా? పోషకాహార సర్వే చేయరా?

–ఎం.అనిల్‌కుమార్, హైదరాబాద్

జ: మన అవసరాల్లో ఎన్నింటినైనా వాయిదా వేసు కోవచ్చు. పిల్లలకు పోషకాహారం వంటి అత్యవసరాన్ని విస్మరించడం, వాయిదా వేయడం, జాప్యం చేయడం అంటే– అది నేరపూరిత నిర్లక్ష్యం, సామాజిక మహాప రాధం...ఆరోగ్యవంతులైన బాలబాలికలే ఏ దేశానికయినా విలువైన సంపద. చేతికి అందింది నోటివరకు చేరక పోవడం, ఒకవేళ నోటికందినా ఆ ఆహారంలో పోషక విలువలు లోపించడమే పలు దేశాల చిరకాల చేదు అనుభవాలు! శిశసంరక్షణ విషయంలో అనేక వైకల్యాలు, వైఫల్యాలు అనునిత్యం కనిపించే ఇండియాలో పోషకాహారానికి సంబంధించిన జిల్లాస్థాయి పరిశీలన (సర్వే) జరిగి పదేళ్లకుపైబడింది. పొరుగుదేశాలైన బంగ్లాదేశ్, పాకిస్థాన్, నేపాల్ క్రమంతప్పక సర్వేలు నిర్వ హిస్తూ తమ దేశాల్లోని స్థితిగతుల మెరుగుదలకు ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నాయి. భారత్‌లో ఏళ్ల తరబడి ఆ ఊసే లేకపోవడం ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణికి నిదర్శనం. జాతీయ పోషణ మిషన్ (ఎన్ఎన్ఎం) ఎప్పుడో 2003లోనే ఏర్పడినా... దేశంలోని ఆరేళ్ల లోపు బాలల్లో 42 శాతం మంది పోషణ లేమితో బాధపడుతున్నారని, ఇది ప్రపంచంలోనే అధికమని ఇటీవలే గుర్తించారు. ఈ వైఫల్యాల చరిత్రను తుడిపి, రాత మార్చి, సరికొత్తగా లిఖించాలన్నదే నేడు నరేంద్ర మోడీ ప్రభుత్వ అభిమతం. ఈ కృషిలో భాగంగానే, పోషకాహార లేమితో తల్లడిల్లుతున్న పిల్లలకు 30 శాతం, పరిస్థితి తీవ్రంగా ఉన్నవారికి 50 శాతం అదనంగా పోషకాలు అందించేందుకు మహిళా, శిశ అభివృద్ధి మంత్రిత్వ శాఖ సిద్ధమవుతోందిప్పుడు!

తెలంగాణలో అమలవుతున్న 'జననీ శిశ సురక్ష', ఆంధ్రప్రదేశ్‌లో గడచిన నవంబ రులో ప్రారంభించిన 'పిల్లల ఆరోగ్య పథకం' సమర్థ అమలుపైనే పోషకాహార కొరతను అధిగమిం చడం ఆధారపడి ఉంది. సమస్యకు పరిష్కారమెప్పుడో ఇంకా అంతు పట్టడం లేదన్న జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే సంస్థ వ్యా ఖ్యను పూర్వపక్షం చేయాలంటే, రెండు ప్రభుత్వాలూ అదు నెరిగి రూపొందించుకున్న పదునైన వ్యూహాలతో ముందుకు కదలాల్సిందే! ఇరుగుపొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కేరళతో పాటు– సిక్కిం, మణిపూర్ ప్రభుత్వాలు తమదైన ముద్రతో పౌష్టికాహార సమస్యను ఎదుర్కొంటున్నాయి. వాటి స్ఫూర్తితో తెలంగాణలోని 18.2 లక్షల మంది బాలలకు 30, 000 అంగన్‌వాడీల ద్వారా పోషకాహారం అందించే 'ఆరోగ్య లక్ష్మి' వంటి పథకాల అమలు ఊపందుకోవాలి. మూడేళ్ల లోపు పసి బిడ్డలకు 'బాలామృతం' పేరిట పోషకాలు అందించాలని తెలంగాణ సర్కారు తాజాగా సంకల్పించింది. వ్యయభా రాలకు వెనకాడకుండా గ్రామసీమల్లోని పేదపిల్లలకు పాల పొడి, గోధుమ వంటి పుష్టికర పదార్థాల పొట్లాలను సరఫరా చేసేందుకు ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకొచ్చింది. సరైన ప్రణాళిక, సకాల ఆచరణ వల్లనే ఏ ప్రభుత్వ లక్ష్య సాధనైనా పరిపూర్ణమవుతుందన్నది 'అంతర్జాతీయ ఆహార విధాన పరిశోధన సంస్థ' దశాబ్దం కిందట భారత్‌కు చేసిన సూచన. ఉభయ తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలకూ అదే శిరోధార్యం కావాలిక!

ప్ర: ఎంబిబిఎస్ కోర్సు చదివేందుకు విదేశాలకు క్యూకడుతున్నారు. ఇక్కడి యూనివర్సిటీల కన్నా అక్కడ క్వాలిటీ బాగుంటుందనా? లేక తక్కువ ఖర్చు అవుతుందనా? విదేశీ విద్యను ఎంచుకోవడం ఎంతవరకూ శ్రేయస్కరం. ఇక్కడి ప్రమాణాలతో పోలిస్తే అక్కడ నాణ్యత ఎంతమాత్రంగా ఉంటుంది? ఇలా పొరుగు దేశాలలో విద్యనభ్యసించడం వలన మనకు నష్టం చేకూరదా?

–స్వాతిరెడ్డి, వరంగల్

జ. మన దేశ డిగ్రీలతో సమానంగా గౌరవంతో చేతికందే పట్టా.. పైగా ఖర్చు తక్కువ...విదేశాల్లో వైద్యవిద్య చదివేందుకు భారత యువతను ఆకర్షిస్తున్న అంశం ఇదే... ఇక్కడి ప్రైవేటు వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్ చదివేందుకు అయ్యే ఐదేళ్ల ఖర్చుతో పోల్చిచూస్తే చాలా తక్కువ మొత్తంతోనే విదేశాల్లో దాన్ని పూర్తిచేసుకునే వెసులుబాటు లభిస్తోంది. అందుకే, ప్రతి సంవత్సరం మన దేశం నుంచి చైనా, నేపాల్,ఉక్రెయిన్, ఫిలిప్పీన్స్, హంగేరీ, రష్యా,కిర్గిస్థాన్ బల్గేరియా, కరేబియన్ దీవులు తదితర దేశాలకు వెళ్లే విద్యార్థుల సంఖ్య షుమారు 10వేలకు పైనే ఉంటోంది. ఐతే కేవలం రెండు తెలుగు రాష్ట్రాల నుంచి విదేశీ వైద్యవిద్యకు వెళ్లేవారే ఏటా రెండువేల మందికిపైగా ఉంటారని తెలుస్తోంది. ఇతర దేశాల్లో వైద్యవిద్యను అభ్యసించి, భారత్‌కు తిరిగొస్తున్న విద్యార్థుల్లో.. ఆశ్చర్యకరంగా సగటున కేవలం 25 శాతం మందే భారతీయ వైద్యమం డలి(ఎంసీఐ) నిర్వహిస్తున్న అర్హత పరీక్షలో ఉత్తీర్ణులవుతున్నారు. ఇది ఆందోళన కలిగించే విషయం. విదేశీ వైద్యవిద్యపై సదవగాహన లేకపోవడం, కళాశాల ఎంపికలో పొరబడడం, ఆరేళ్ల వైద్యవిద్యకాలాన్ని సద్వినియోగం చేసుకోకపోవడం.. తదితర కారణాలతో వీరు ఇక్కడ కనీస అర్హత పరీక్షను దాట లేకపోతున్నారనేది నిపుణుల అభిప్రాయం. ఈ పరిస్థితుల్లో విదేశీ వైద్యవిద్యను ఎంచుకోవడం దగ్గరి నుంచే ఆచితూచి అడుగులేయాల్సిన అవసరముంది. భారత్‌లో వైద్యవిద్య అనేక మందికి అందని ద్రాక్షే.. అందుకే ఔత్సాహిక విద్యార్థులు పెద్ద సంఖ్యలో విదేశీ కళాశాలలపై దృష్టి పెడుతున్నారు. మన దేశంలో ప్రైవేటు కళాశాలల్లో ఎంబీబీఎస్ ఐదేళ్ల కోర్సుకు సగటున రూ.50 లక్షల నుంచి రూ.80 లక్షల వరకూ ఖర్చవు తోంది. అదే విదేశాల్లో ఐదారేళ్ల వైద్యవిద్యను పూర్తిచేయడానికి వసతి, భోజనాదులన్నీ కలిపి అయ్యేది ఇందులో సగమే! ఉదాహరణకు చైనాలో రూ.20లక్షలు, ఫిలిప్పీన్స్‌లో రూ.20–25 లక్షలు, ఉక్రెయిన్‌లో రూ.20–25 లక్షలు, కిర్గిస్థాన్‌లో రూ.16 లక్షలు, రష్యాలో రూ.18–20 లక్షల వంతున ఖర్చవుతోంది. దీంతో మన దేశంలో ప్రభుత్వ వైద్యకళాశాలల్లో సీటు పొందలేని విద్యార్థుల్లో కొందరు విదేశాల్లో వైద్యవిద్య వైపు మొగ్గుచూపుతున్నారు.

నూకారపు సూర్యప్రకాశరావు
చైర్మన్, సూర్య తెలుగు దిన పత్రిక

## మెయిల్ అడ్రస్

SPR publications, Surya Soudha, Plot.No: 185,
M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar,
Chandanayak Thanda, Madhapur, Opp: Hi-Tech City, Hyderabad - 500 072

# లెజెండ్



# జెజె థామ్సన్


## ఎలక్ట్రానిక్స్ యుగ నిర్మాత, నోబెల్ బహుమతి గ్రహీత

**ఇది ఎలక్ట్రానిక్స్ యుగం. ఆ ఎలక్ట్రాన్స్‌ని గుర్తించి ప్రపంచ ఖ్యాతి పొందిన గొప్ప వ్యక్తి సర్ జోసెఫ్ జాన్ థామ్సన్. 1906లో ఆయన విశిష్ట కృషికి గుర్తింపుగా ఫిజిక్స్‌లో నోబెల్ బహుమతి లభించింది. అంతేకాదు, ఆయనవద్ద శిక్షణ పొందిన ఎనిమిది మంది విద్యార్థులకు విడివిడిగా నోబెల్ బహుమతులు లభించడం అపూర్వం. ఆయన కుమారుడు జార్జ్ పగెట్ థామ్సన్‌ని కూడా నోబెల్ బహుమతి వరించింది. ఆయన సైన్స్‌లో అష్టదిగ్గజాలను తీర్చిదిద్దిన అఖండ ప్రజ్ఞాశాలి. జె.రాబర్ట్ ఓవెన్‌హామర్, ఓవెన్ రిచర్డ్‌సన్, విలియం హెన్రీబ్రాగ్, నీల్స్‌బోర్ వంటి వారంతా ఆయన విద్యార్థులే.**

ఇంగ్లండులో కేంబ్రిడ్జి యూనివర్శిటీలో ఆయన విద్యార్థులు గురువును మించిన శిష్యులని నిరూపించుకున్నారు. అందరూ కలిసి ఎలక్ట్రానిక్స్ తీర్చిదిద్ది 20వ శతాబ్దాన్ని ఎలక్ట్రానిక్స్ యుగంగా, అణుయుగంగా రూపొందించారు. అందుకే జె.జె.థామ్సన్ ఉపాధ్యాయునిగా అఖండ ప్రజ్ఞాశాలి. తన విజ్ఞానాన్ని అందరికీ పంచి, వారిలో నిబిడీకృతమైన ప్రజ్ఞను వెలికితీసి, వారిని ప్రపంచ ఖ్యాతి పొందిన శాస్త్రజ్ఞులుగా ఆయన తీర్చిదిద్దారు. 'గురువు' అన్న నిర్వచనానికి ప్రతిరూపంగా నిలిచారు. తన జ్ఞానాన్ని అందరికీ పంచిపెట్టారు. 20వ శతాబ్దంలో సైన్స్ క్షేత్రాన్ని తన శిష్యగణంలో సస్యశ్యామలం చేశారు. అంతేకాదు, థామ్సన్ కేంబ్రిడ్జి యూనివర్శిటీలోనే తన జీవితాన్నంతా గడిపి ఎన్నోతరాల విద్యార్థులకు రూపురేఖలు దిద్దారు. విద్యార్థి అంటే ఆయనకు ఎంతో ప్రేమ, ఆప్యాయత. అందరినీ సమానంగా గౌరవించారు, ప్రోత్సహించారు. అలాంటి అసమానవ్యక్తి అయిన జె.జె.థామ్సన్ 1856 డిశంబరు 18న ఇంగ్లండులో మాంఛెస్టర్ లాంక్‌షైర్‌లో ఒక టెక్స్‌టయిల్ కుటుంబంలో జన్మించారు. తండ్రి పుస్తకాల షాపు యజమాని. స్కాట్‌లాండు నుండి ఆయన తాత ఇంగ్లండుకు వచ్చారు. ఇంగ్లండువారికి స్కాట్‌లాండ్ అంటే కొంచెం చిన్నచూపు. అలాంటి వాతావరణంలో, ఒక చిన్న ప్రైవేటు స్కూలులో చదువుతున్న జె.జె.థామ్సన్ అఖండ ప్రజ్ఞాశాలి అవడం గొప్పతనం. ఈ స్కాట్ 14 సంవత్సరాల చిన్న వయస్సులోనే ఓవెన్స్ కాలేజీలో చేరాడు. తండ్రి తన కొడుకు ఇంజనీరు కావాలని కలలుగన్నాడు. కాని హటా త్తుగా అతను చనిపోవడంతో అది కలగానే మిగిలి పోయింది. అయితే, నిరాశనిస్పృహలు తెలియని ఈ ప్రజ్ఞా వంతుడు తండ్రి మరణించిన మూడు సంవత్సరాలలోనే ప్రఖ్యాత కేంబ్రిడ్జి యూనివర్శిటీలోని ట్రినిటీ కాలేజీలో అడుగు పెట్టాడు. 1880లో బి.ఏ.లో మేథమేటిక్స్‌లో ఈ మేధో సంపన్న విద్యార్థి తన ప్రజ్ఞతో రెండు విశిష్ట ప్రైజులు పొందాడు. 24 సంవత్సరాల చిన్న వయస్సులోనే కేవెండిష్ ప్రొఫెసర్ ఆఫ్ ఫిజిక్స్ అయ్యాడు. తనకు గణితంలో వున్న అపారపరిజ్ఞానం తో థీరెటికల్ ఫిజిక్స్‌లో బాగా రాణించాడు. అయితే ఫిజిక్స్‌లో సిద్ధాంతీకరిస్తే చాలదు. దానిని ఎక్స్ పరిమెంట్ ద్వారా నిరూపించడం తోడయితేనే తన ప్రతిభను ప్రపంచం గుర్తించగలదని గ్రహించాడు. 1881లో థామ్సన్ వ్రాసిన సైంటిఫిక్ పేపర్, తరువాత ఐన్‌స్టయిన్ సిద్ధాంతానికి మార్గదర్శకమయింది. 24 సంవత్సరాల వయస్సులో వున్న నవయువకుడైన థామ్సన్ తన సిద్ధాంతాన్ని ఫిజిక్స్‌లో ప్రతిపాదిస్తూ వీరర, జుఅవతీస్త్ర రెండూ సమానమని సిద్ధాంతీకరించాడు. ఆ సిద్ధాంత ఆధారంగా ట్రినిటీకాలేజీలో డిగ్రీ పొంది, ప్రఖ్యాత కేవెండిష్ లేబరేటరీలో పరిశోధన ప్రారంభించాడు. అప్పటివరకూ ఆ లేటరేటరీ అధిపతి అయిన లార్డ్ రాలీ రాజీనామా చేస్తూ, ఈ 28 సంవత్సరాల థామ్సన్‌ని లేబరేటరీకు అధిపతిగా నియమించారు. దానితో పెద్దకలకలం బయలుదేరింది. ఇంత చిన్నవాడికి అంత పెద్ద పదవా అని విమర్శలు ప్రారంభం అయ్యాయి. అయితే, అనతికాలంలోనే తన అఖండిపజ్ఞని నిరూపించి ప్రపంచంలోనే అత్యున్నత పరిశోధనాశాలగా థామ్సన్ దానిని తీర్చి దిద్ది కీర్తిపతాకాన్ని ఎగురవేశాడు. అంతేకాదు, అప్పటివరకూ తనకు స్త్రీల శక్తిసామర్థ్యాలపై, అందులోనూ సైన్స్‌లో వారి పాత్రపై అనుమానం వున్న థామ్సన్‌కి తన క్లాసులో ఒక అమ్మాయి వుండటం ఆశ్చర్యం కలిగించింది. నేను చెప్పే సైన్స్ సిద్ధాంతాలు ఈ నవయువతికి అర్థం అవుతాయా అని చిన్నచూపు చూశాడు. అయితే ఆ అమ్మాయి తన అంచనాలు తల్లక్రిందులు చేస్తూ, తన ప్రజ్ఞను సైన్స్‌లో ప్రదర్శించడమే కాక, త్వరలోనే ఆయన జీవిత భాగస్వామి అయింది! వారిద్దరి సంతానమైన కొడుకు నోబెల్ బహుమతి కూడా పొందడం ప్రత్యేకత. ఆమే రోజ్ పగెట్.తన ఫిజిక్స్ సిద్ధాంతాన్ని లేబరేటరీ పరిశోధనల ద్వారా నిరూపించి 1897లో థామ్సన్ ఎలక్ట్రాన్ పితామహుడు అయ్యాడు. 1906లో ఫిజిక్స్‌లో థామ్ సన్‌కి నోబెల్ బహుమతి లభించింది. 1908లో బ్రిటీష్ మహారాజు అత్యున్నత గౌరవ బిరుదును ప్రదానం చేయడంతో సర్ థామ్సన్ అయ్యాడు. 1912లో 'ఆర్డర్ ఆఫ్ మెరిట్' కూడా వచ్చింది. 1914లో ఆక్స్‌ఫర్డ్ యూనివర్శి టీలో అనర్గళంగా ఉపన్యాసం యిచ్చాడు. 1918లో సర్ థామ్సన్ 'మాస్టర్ ఆఫ్ ట్రినిటీ కాలేజ్, కేంబ్రిడ్జి అయ్యాడు. ఆయన తన 83వ ఏట 1940 ఆగస్టు 30న చనిపోయే వరకూ అదే పదవిలో కొనసాగి, తన అఖండ ప్రజ్ఞను ప్రదర్శించాడు. థామ్సన్‌ను వెస్ట్ మిన్‌స్టర్ ఆబీలో ప్రఖ్యాత శాస్త్రజ్ఞుడు, యుగకర్త న్యూటన్ సమాధి దగ్గరలోనే ఖననం చేశాడు.ఎలక్ట్రాన్‌ని కనుగొనడం థామ్సన్ సాధించిన గొప్ప విజయం. దానితో ఎలక్ట్రానిక్స్ యుగం ఆరంభం అయింది. థామ్సన్‌కి ముందే విలియం ప్రౌట్, నార్మన్ లావేయర్ లాంటి సైంటిస్టులు ఆటంలు అనేవి అంతకంటే మౌలికమైన యూనిట్‌లో నుండి వస్తున్నాయని గుర్తించారు. ఆ యూనిట్ హైడ్రోజన్ సైజుదని భావించారు. కాని థామ్సన్ పరిశోధనల ద్వారా కనుగొన్నది ఏమిటంటే ఆటం కంటే మౌలికమైన యూనిట్ ఆటం కంటే వెయ్యి రెట్లు చిన్నది అని, ఆటంలో ఆ సబ్ పార్టికల్‌ని యిప్పుడు ఎలక్ట్రాన్స్ అని పిలుస్తున్నారు. థామ్సన్ కాథోడ్ కిరణాలపై పరిశోధన చేస్తూ ఈ విషయాన్ని 1897 ఏప్రిల్ 30న గుర్తించాడు. హైడ్రోజన్ ఆటం కంటే కాథోడ్ రేస్ 1000 రెట్లు చిన్నవే కాకుండా అవి ఏ రకమైన ఆటం నుండి వచ్చినా, వాటి వీరర ఒక్కటేనని, అవి ఆటంలకు మూలమని గుర్తిం చాడు.. కాని సైంటిస్టులు వాటిని ఎలక్ట్రాన్ అని పిలువడానికి యిష్టపడ్డారు. 1894లో జార్జి జాన్‌స్టన్ స్టోనీ "ఎలక్ట్రాన్" అనే పదాన్ని ప్రయోగించాడు. ఆ పేరునే శాస్త్రజ్ఞులు వాడటం ప్రారంభించారు.

## నవ కవిత్వం

### అక్షర శ్రామికుడు " రామోజీ "



కృషి, దీక్ష, పట్టుదల,
అయనకున్న సుగుణాలు
తనదైన శైలిలో పత్రికా రంగంలో
ప్రతిభ చూపిన ఆదర్శ వ్యక్తిత్వం
ఆయన పేరే ఈనాడు రామోజీరావు
అప్పటికీ, ఇప్పటికీ, ఎప్పటికీ
ఉన్నత విలువలు కాపాడే జర్నలిజం
కోటాను కోట్ల సంపద వున్నా
శాశ్వతం కాని ఈ దేహం పై
మోహం ఎందులకు
అన్న నగ్న సత్యం
తెలియజేసిన అంతర్యామి
అంతరంగం ఒక మకరందం
అంటూ భావి తరాలకు
తెలుగు వెలుగుల కీర్తి కిరీటం
మహిళా మణుల ప్రతిభ కు
వసుంధర క్రాంతి వెలుగులు
మహిళల్లో చైతన్యం
ఈటీవీ కార్యక్రమాలు
ప్రపంచానికి ఆదర్శం
రామోజీ ఫిల్మ్ సిటీ
ఆధునిక భావాలతో
రాజకీయ రంగంలో సంచలనం
సృష్టించిన బహుముఖ ప్రజ్ఞాశాలి
చెరుకూరి రామోజీరావు
తెలుగింటి ముద్దు బిడ్డ
ఈనాడు తెలుగు బిడ్డ
ఆయన లేని లోటు తీరనిది
అశ్రు నయనాలతో
శ్రద్ధాంజలి పుష్పాంజలి.....

**ఎల్. ప్రఫుల్ల చంద్ర**
**6300546700**

## లేఖలు

**ముఖచిత్ర కథనం బాగుంది**తెలంగాణ కళా రూపాలపై ప్రత్యేక కథనం ఆదివారం అనుబంధంలో ప్రచురించడం హర్షణీయం. మనకు దగ్గరలోనే సదరు ప్రదర్శనలు జరిగినా వాటి గురించి తెలియకపోవటం విచారకరమే. ఈ తరహా వ్యాసాలు పూర్తి స్థాయిలో మరిన్ని వెలువరించాలని కోరుకుంటున్నాం. రచయితకు, ప్రచురించిన సంపాదక వర్గానికి ధన్యవాదాలు. ఈ తరహా మరిన్ని వ్యాసాలు ప్రచురిం చాలని కోరుకుంటున్నాం. ప్రచురించిన ఎడిటర్, యాజమాన్యాలకు ధన్యవాదాలు. సందర్భాను సారంగా మన పత్రికలో ప్రత్యేక వ్యాసా లు రాయించి ప్రచురిస్తున్న మీకు, సంపాదక వర్గానికి కృతజ్ఒతలు. తెలుగు భాషపైనా ఓ ప్రత్యేక కాలమ్ నిర్వహిస్తే బాగుంటుంది. భాషను మర చిపోయి బావ దారిద్రంలో ఉన్న వారికి ఉపయోగ పడుతుందని నా మనవి.

**– వారాంతపు రజనీ, వరంగల్**
**–బి మధుశేఖర్, హైదరాబాద్**




**సినిమా రివ్యూలు బాగున్నాయ్**
వారం వారం విడుదలవుతున్న చిత్రాలలో మంచి చెడ్డలను, నటీ నటులు, సాంకేతిక నిపుఫణుల పనితీరును అర్ధవంతంగా వివరి స్తున్న విశ్లేషకులకు ధన్యావాదా లు. ప్రధానంగా ధియేటర్లలోకి రాకుండా ఓటిటికే పరిమితమవు తున్న సినిమా లపైనా విశ్లేషణలే చేస్తుండటం హర్షించదగ్గది.

**– ముక్కామలపద్మావతి, హైదరాబాద్**

**కథలు బాగున్నాయి**
వారం వారం ప్రచురిస్తున్న కథలు బాగున్నాయి కొత్త రచయితలకు మీరందిస్తున్న ప్రోత్సాహం బాగుం ది. . రచిత కథనా న్ని బాగా నడిపిస్తున్నారు. మంచి రచ నలు అందిస్తున్న మీకు ధన్యవా దాలు


**–శ్రీవల్లి తన్మయ్, హైదరాబాద్,**

## ఎలా ఉంటారో కదా మనుషులు"



ఎలా ఉంటారో కదా మనుషులు!
పైన పటారం లోన లొటారం లాగా
ఖాళీ పాత్రల్లాంటి వాళ్ళు.
గుమిగూడిన విషాదం లాంటివాళ్ళు
కోపపు కుబుసం విడిచాక కరిగి
ఫక్కున నవ్వే వాళ్ళు
సంగీతం లాంటి ఇంగితం
గల వాళ్లు
ఉపద్రవాల్లాంటి వాళ్ళు
అంతమాత్రానికే చిరిగిపోయే
ఉల్లిపొర లాంటి మనస్సు వాళ్ళు.
ఎన్ని రకాలో కదా మనుషులు!
వినకున్నా విప్పి చెప్పేవాళ్ళు
చెప్పేదేమీ లేకున్నా
వాట్సాప్ స్టేటస్ ముఖాలై
వ్రేలాడేవాళ్లు.
చిన్నబోయిన ముఖాల్లాంటి వాళ్ళు.
వాళ్లనిండా వాళ్ల కలలై,
రాత్రి నిద్దురలో సంచరించే వాళ్ళు.
ఉనికి కోసం వెంపర్లాడే వాళ్ళు.
ఉడికిన కందగడ్డలాంటి
ముఖం వాళ్ళు.
ఇలానే ఉంటారు కదా మనుషులు!
పెరటి గోడ మీద
ఎండ పొడలాంటి మనుషులు.

**లేదాళ్ళ రాజేశ్వర రావు,**
**9441873602,**











# సూర్య బుడత



## దారిని కనుక్కోండి



## రంగులు వేయండి



## వారి వయసు ఎంతెంత?

ఒక కళాశాల తరగతిలో 38 మంది విద్యార్థుల సరాసరి వయస్సు 17 ఏళ్ళు, ఆ తరగతి లో కొత్త గా ఒక విద్యర్ధి చేరాడు , మరియు క్లాసు ఉపాధ్యాయుని వయసు ను కలిపితే తరగతి లోని అందరి సగటు వయసు 17.45 ఏళ్ళకు పెరిగింది. కొత్త విద్యర్ధి వయస్సు ఉపాధ్యాయుని వయసు లో సగం కంటే ఒకటి తక్కువ అయితే వారి వయసు ఎంతెంత?


– చామర్తి వెంకట రామ కృష్ణ
1-9-714 /-201
అడిక్మెట్, హైదరాబాద్ 500044

జవాబు: కొత్త విద్యార్ధి వయస్సు 16, ఉపాధ్యాయుని వయస్సు 36

## చుక్కలు కలపండి



## తేడాలు గుర్తించండి





జిక్కి అని ముద్దుగా పిలుచుకునే పి.జి.కృష్ణవేణి (1938 – 2004) తెలుగు, తమిళ, కన్నడ, మళయాళ, సింహళ మరియు హిందీ భాషలలో ప్రసిద్ధ సినీ గాయకురాలు. మూడు దశాబ్దాల పాటు పదివేలకు పైగా పాటలు పాడారు. చిత్తూరు జిల్లాలోని చంద్రగిరిలో జన్మించిన జిక్కి ఏ సంగీత శిక్షణ లేక పోయినా వినికిడి జ్ఞానంతో పాడటం నేర్చుకుంది.

# జావళి గీతాల జిక్కి



జిక్కి తండ్రి మద్రాసులో స్టూడియోలో చిన్నాచితక పనులు చేస్తుంటే ఆమె ఎప్పుడైనా వెళ్లినప్పుడు అదంతా తిరిగేది. అలా తిరుగుతున్నప్పుడు చూసిన ప్రముఖ దర్శకులు గూడవల్లి రామబ్రహ్మం, పంతులమ్మ (1943) సినిమాలో చిన్నవేషంతో పాటు పాట పాడే అవకాశం కల్పించారు. జిక్కి అప్పట్లో ప్రముఖగాయకుడైన ఏ.ఎమ్.రాజాను ప్రేమవివాహం చేసుకుంది. వీరికి ఆరుగురు సంతానం. అరవయ్యేళ్లు దాటాక కూడా ఆమె ఆదిత్య 369 సినిమాలో జాణవులే... అనే పాట పాడి తన గొంతులో ఇంకా వాడి తగ్గలేదని నిరూపించారు.

**హాయి హాయిగా ఆమనిలా:** పిల్లపాలు గజపతి కృష్ణవేణి అంటే ఎవరో చెప్పలేరు కానీ జిక్కి అనగానే ఆమె ప్రముఖ గాయని అని ఎవరైనా గుర్తుపడతారు. కమ్మని కంఠంతో మధురమైన పాటలతో దక్షిణాది సినీ ప్రేక్షకులను మైమరపించారామె.ఒకే స్వరంలో అటు మధురానుభూతిని, ఇటు కవ్వింపునీ పలికించ గల గాయని జిక్కి. ఆమె పాట వింటే పులకించని మది పులకిస్తుంది, ఆమని హాయిగా సాగుతుంది. ఎన్ని సార్లు విన్నా ఆమె గాత్రంపై మోజు తీరలేదు అనిపిస్తుంది. 'హాయి హాయిగా ఆమని'లా సాగే జాణ పదాల స్వరం – 'పులకించని మదిని సైతం పులకింపచేసే భా'స్వరం' జిక్కీ సొంతం. ఆమె గుర్తుకు రాగానే శృంగార, జానపద బాణీలు మదిలో మెదులుతాయి. "రాజశేఖరా నీపై మోజు తీరలేదురా" లాంటి విరహగీతాలే కాదు, పోలీసెంకటసా మిని మరవలేని మనసూ, బంగారిమా మని పిలిచే పిలుపూ ఆమె పాటలో మిళితమైంది.

**బాలనటిగా ఎంట్రీ:** ఆమె సినీరంగానికి పరిచయమైంది గాయనిగా కాదు, 'పంతులమ్మ' చిత్రంలో బాలనటిగా పరిచయమయ్యారు. అదే సినిమాలో పాట కూడా పాడారు. ఇంకా త్యాగయ్య, మంగళసూత్రం, గొల్లభామ చిత్రాల్లో నటించారు. తర్వాత 'జ్ఞానసుందరి' అనే తమిళ సినిమాతో పూర్తి గాయనిగా మారారు. ఈ చిత్రంలో జిక్కి పాడిన పాట బాగా ప్రేక్షకాదరణ పొందింది. దాంతో అప్పటి సినీ సంగీత దర్శకులందరి దృష్టి జిక్కిమీదనే. 1950 దశకంలో దక్షిణ సినీ పరిశ్రమలో గాయనిగా జిక్కికి తిరుగులేదు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, సింహళ, హిందీ... ఇలా ఏ భాషలోనైనా ఆమె గాత్రమే వినిపించేది. మొత్తం పది వేలకు పైగా పాటలు పాడారు. సహ గాయకుడు ఎ.ఎం.రాజాతో కలిసి హిందీ చిత్రంలో పాడారు. హిందీ భాషలో పాడిన తొలి తెలుగు గాయకులు వీరిద్దరే. ఎన్నో హిట్ పాటలు పాడిన వీరిద్దరూ తర్వాత వివాహం చేసుకున్నారు.

**ఏరువాకా సాగాలో రన్నో చిన్నన్న:**

ఎవరికి పాడుతున్నాం అనేది దృష్టిలో పెట్టుకుని పాడటం ముఖ్యమని భావంచేవారు జిక్కి. అలా పాడిన పాటే 'రోజులు మారాయి' చిత్రంలో "ఏరువాక సాగారో రన్నో చిన్నన్న" పాట. ఈ పాట ఆమెకే కాదు, ఆ సినిమకూ మంచి పేరు తెచ్చింది. తెలుగు సినిమాల్లో జానపద గీతాల రచనకు పెట్టింది పేరు కొసరాజు, మాస్టర్ వేణు సంగీత సారథ్యంలో వచ్చిన ఈ పాట ఇప్పటికీ తెలుగు సినీ ప్రేక్షకుల మదిలో తాజాగానే ఉంది.

ఘంటసాల, జిక్కి ఆలపించిన "హాయి హాయిగా ఆమని సాగే" అల్‌టైమ్ హిట్ పాట. వినటానికి ఎంతో శ్రావ్యంగా,

తెలుగు ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్న ఈమె విరహగీతాలతో పాటు ఉల్లాసకరమైన పాటలు, ప్రేమగీతాలు ఎన్నో పాడారు. కొన్ని కారణాల వల్ల సినిమాల్లో పాడటం మానేసినా, కచేరీలు చేశారు. భర్త ఎ.ఎం.రాజా రైలు యాక్సిడెంట్లో చనిపోయిన తర్వాత తన ఇద్దరు కొడుకులతో కలిసి సంగీత బృందాన్ని ప్రారంభించి, విదేశాల్లో అనేక సంగీత కార్యక్రమాలు నిర్వహించారు. ఆమె ఎప్పుడూ డబ్బు ముఖ్యమనుకోలేదు. దానికి ఉదాహరణ ఓ తమిళ సినిమాలో మొత్తం పాటలు పాడే అవకాశం వచ్చినప్పుడు, నిర్మాత ఎక్కువ మొత్తంలో డబ్బు ఇచ్చినా తనంతటతానే ఆ డబ్బులు తగ్గించుకున్నారు.

సులువుగా సాగిపోతున్నట్లు అనిపించే పాట. ఇదే పాటను హిందీలో పాడిన మొహమ్మద్ రఫీ, లతా మంగేష్కర్‌లు 'ఘంటసాల, జిక్కిలా ఈ పాటకు న్యాయం చేయలేం' అన్నారంటేనే తెలుస్తుంది ఈ పాటలోని స్వరాలు పాడటం ఎంత కష్టమో.

'అనార్కలి' చిత్రంలో అందరూ ఇష్టపడే "జీవితమే సఫలము రాగసుధా భరితము, ప్రేమకథా మధురము" పాటలో జిక్కి తీయని గాత్రాన్ని మర్చిపోలేం. హిందీ అనార్కలీలో "ఏ జిందకీ ఉసీకీ హై" పాటకి అనుసరణే తెలుగులో పెట్టారు సంగీత దర్శకులు ఆదినారాయణరావు. ఇందులో ఎక్కువ జనాదరణ పొందిన మరో పాట "రాజశేఖరా నీపై మోజు తీరలేదురా". ఈ పాటలో ఈ చిత్ర దర్శకుడు, నృత్య దర్శకుడు అయిన వేదాంతం రాఘవయ్య అక్బర్ ఆస్థాన గాయకుడిగా కనిపిస్తారు.

"పులకించని మది పులకించు" (పెళ్ళి కానుక), "చాంగురే బంగారు రాజా" (శ్రీకృష్ణపాండవీయం), "చెట్టులెక్కగలవా.. ఓ నరహరి పుట్టలెక్కగలవా..." (చెంచులక్ష్మి), "చిగురాకులలో చిలకమ్మా", "రావోయి మా ఇంటికి" (దొంగరాముడు), "ఎక్కడమ్మా చంద్రుడు" (అర్ధాంగి), "ఓహో బస్తీ దొరసాని" (అభిమానం), "బతుకు నీ కోసమే" (ఇంటిగుట్టు), "చల్లని వెన్నెల సోనలు" (వెలుగునీడలు), "రాధ రావే రాణీ రావే" (శాంతినివాసం), "ఓ దేవదా... చదువూ ఇదేనా" (దేవదాసు), "వగలోరు వగలు తళుకు బెళుకు వగలు" (పాతాళభైరవి), "కొమ్ములు తిరిగిన మగవారూ కొంగు తగిలితే పోలేరు", "జాణవులే వర వీణవులే" (ఆదిత్య 369), "నిన్నే పెళ్ళాడేస్తానంటూ" (నిన్నే పెళ్ళాడతా), "అలనాటి రామ చంద్రుడు అన్నింటా సాటి" (మురారి) లాంటి ఎన్నో మరపురాని, మర్చిపోలేని పాటలు ఆమె సొంతం.

తెలుగు ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్న ఈమె విరహగీతాలతో పాటు ఉల్లాసకరమైన పాటలు, ప్రేమగీతాలు ఎన్నో పాడారు. కొన్ని కారణాల వల్ల సినిమాల్లో పాడటం మానేసినా, కచేరీలు చేశారు. భర్త ఎ.ఎం.రాజా రైలు యాక్సిడెంట్లో చనిపోయిన తర్వాత తన ఇద్దరు కొడుకులతో కలిసి సంగీత బృందాన్ని ప్రారంభించి, విదేశాల్లో అనేక సంగీత కార్యక్రమాలు నిర్వహించారు. ఆమె ఎప్పుడూ డబ్బు ముఖ్యమనుకోలేదు. దానికి ఉదాహరణ ఓ తమిళ సినిమాలో మొత్తం పాటలు పాడే అవకాశం వచ్చినప్పుడు, నిర్మాత ఎక్కువ మొత్తంలో డబ్బు ఇచ్చినా తనంత టతానే ఆ డబ్బులు తగ్గించుకు న్నారు.

చాలా కాలం తర్వాత ఆమె 'ఆదిత్య – 369, సీతారామయ్యగారి మనవరాలు, నిన్నే పెళ్ళాడుతా, చివరిగా 'మురారి' చిత్రంలో పాడారు. పాటకే తన జీవితం అంకితం చేసుకున్న జిక్కి బ్రెస్ట్ క్యాన్సర్‌తో 2004 ఆగస్టు 16న చనిపోయారు. ఆమె శ్వాస ఆగిపోయినా మన గుండెల్లో జిక్కి గొంతు ప్రతిధ్వనిస్తూనే ఉంది.

**ప్రాచుర్యం పొందిన గీతాలు:** వద్దురా కన్నయ్యా! ఈ పొద్దు ఇలు వదలి పోవద్దురా అయ్యా జీవితమే సఫలము ప్రేమకథా మధురము ఏరువాకా సాగారో రన్నో చిన్నన్నా
పందిట్లో పెళ్లవుతున్నాదీ,
పులకించని మది వులకించు లాంటి పాటలు













కథ

# కడుపుకోత - విధిరాత..?

ఎం.సూర్యనారాయణ రాజు

కొడుకు రామారావుని శివరావు భూమీ పుత్రా చూసేటువంటి గుమాస్తా పనిలో పెట్టించింది.దానితో తాత్కాలికంగా ఆమె కొంతలోకొంత ఉపశమనం పొందగలిగింది. రానురాను రామారావు కూడా అదుపాజ్ఞలు లేక దుర్వసనాలకు బానిసై చిత్తం వచ్చినట్లు నడుచుకోసాగాడు.గౌరమ్మ అతగాడి బాధ్యత మరింక మోయగల శక్తి లేక పెళ్ళిచేసి వేరు పెట్టి, నీ సంసారం నువ్వు చూసుకోమంది. కోతికి కొబ్బరి కాయ దొరికినట్లు రామారావు తల్లిని వదిలి పెళ్ళాం బెల్లంగా భావి ంచి వేరే మకాం పెట్టుకున్నాడు.శివరావు తనకు శిస్తు తాలూకూ వసూళ్ళు సరిగా ముట్టక పోవడంతో రామారావుని గుమాస్తాగా తొలగించాడు.మరోచోట లారీ ట్రాన్స్ పోర్ట్‌లో ఉద్యోగం ఇప్పించాడు.

గౌరమ్మ కూతురు పేరు లక్ష్మి. తల్లీ కూతుళ్ళిద్దరూ వాళ్ళచుట్టం డాక్టర్ శివరావు ఇంట్లోనే అద్దెకుండేవాళ్ళ దగ్గర పాచి పనులు దగ్గర్నుంచి, నీళ్ళు తీసుకు రావడం వగైరా పనులన్నీ చేసి వాళ్ళిచ్చే తృణమో పణమో ఆనందంగా కాలక్షేపం చేస్తుంగారు. గౌరమ్మ కొడుకు పేరు రామారావు. వాడికి ఎంత ప్రయత్నించినా చదువాట్టే అబ్బలేదు. దానిలో తల్లి సలహాపై శివరావు ఇంట్లో ఆ పనీ ఈ పనీ కల్పించుకొని చేస్తూ ఉండడం మొదలెట్టాడు. గౌరమ్మ భర్త చనిపోయి ఐదేళ్ళయింది.

లక్ష్మి వయస్సు పదహారు సంవత్సరాలు. రామారావుకి పన్నెండేళ్ళు.తల్లీ కూతుళ్ళిద్దరూ పని చేసిన చోట వాళ్ళిచ్చిన కూరలతో అన్నంతో పొట్ట పోసుకోవడం, లేని నాడు గంజి కాసుకొని తాగడం చేస్తూ వుంగారు. అదీ లేక పోతే పస్తులుండడం జరిగేది. అదే మేడమీద ఒక పక్క శివరావుతాలూకు సంసారం, దానికెదురుగా దామోదరం అనేబ్రాందీ షాపు ఓనరు, అతని ప్రక్కగా కృష్ణమూర్తి అనే మెడికల్ రిప్రజెంటేటివ్,మూడవ పోర్షన్‌లో శివరావు మేనకోడలు ఆమె భర్త స్కూలుటీచరు అద్దెకుండేవారు.అయితే ఆ రెండు పెద్ద పోర్షన్లకు ఎదురు మేడలో పేషంట్సుకని కట్టిన సింగిల్‌రూముల్లో దాదాపు ఎనిమిది మంది పెళ్ళైన, పెళ్ళికాని ,చిన్న ఉద్యోగులు సంసారాలు లేకుండా ఉండేవాళ్ళు. మూడు మేడల మేటికలయిక ఒక మేడగా అవతరించింది. పై విధంగానే క్రిందా కొన్ని సంసారాలు అద్దెకుండేవారు. పోతే ఆ రెండు పెద్ద పోర్ష న్లకే ఎదురు మేడలో పేషంటకల క్లినిక్ కట్టిన సింగిల్‌రూములో దాదాపుగా ఎనిమిది మంది పెళ్ళైన, పెళ్ళికాని కుర్ర చిన్న ఉద్యోగులు సంసారాలు లేకుండా ఉండేవాళ్ళు. మూడు మేడల మేటి కలయిక ఒక మేడగా అవతరించింది. పై విధంగానే క్రిందా కొన్ని సంసారాలు అద్దెకుండేవి. దాన్ని చూపరులందరూ సంబరాల రాంబాబు బిల్డింగ్ అని కామెంట్ చేస్తుండేవారు. ఆ కొంపలో తెవారిందగ్గర్నుంచి పదిగంటలవరకూ, రాత్రి ఆరు గంటలనుంచి పది గంటల దాకా కోలాహలం ఎక్కువగా ఉంటుంది. మిగిలిన సమయాల్లో ఆట్టే రణగొణధ్యనులు వినపించవు. ఇదీ సూక్ష్మంగా ఆ ఇంటి కథ.

కష్టపడి పని చేయడం వలనో, తిండి విషయంలో క్రమం లేకనో లక్ష్మి బాగా వయసుకు మించిన అంగసౌష్టవంతో పుష్టిగా కనిపించేది. మేడమీద సింగిల్ రూములో అఘోరిస్తున్న బ్రహ్మచారులు, పెళ్ళై పెళ్ళాల్ని వదిలేసిన వాళ్ళు లక్ష్మిని చూస్తున్నప్పుడల్లా లొట్టలేస్తూ గంగవెర్రులెత్తిన వాళ్ళలా చుట్టుకుపోతుండేవాళ్ళు, కేరింతలు కొడుతుండేవారు. ఆమెకు వినబడేల కొంటె మాటలు పేలడం, వంక పెట్టి ఆమె అందాల్ని వర్ణించడం లాంటి చిలిపి చేష్టలు చేసేవారు.

క్రింది పోర్షన్లో ఒక సారి రామకోటిగారి భార్య పుట్టింటికెలితే ఆయన ఊళ్ళో లేని వారం రోజులూ లక్ష్మి ఆ ఇంటికి కాపలా పడుకోవలపి వచ్చింది. బైట మంచం మీద లక్ష్మి పగలంతా పని చేసి ఉండడం వల్ల రాత్రంతా ఆదమరచి పడుకునేది. మొదటి ఆట చూసొచ్చిన కుర్ర కుంకలు ఆమె ఒంటరిగా పడుకోవడం గమనించి ఆమెకు తెలియకుండా ఆమెను చూస్తూ నేత్రానందం పొందేవారు. బ్రహ్మచారుల లివింగ్‌గా పోరుమోసిన వాళ్ళ రూమ్స్‌లో వివాహితులైన బుద్ధిమంతులు ఒకరో ఇద్దరో చిన్న ఉద్యోగులు,మరొకతను భార్యను వదిలే శాడు.నాలుగో రూములో ఉండే వ్యక్తి షా అతనిది షూ కంపెనీలో సేల్స్‌మెన్ ఉద్యోగం, తుంటరి. ఐదో రూంలో వ్యక్తి పాల ప్రాజెక్టులో సేల్సుమెన్, పేరు గంగారాం.ఏడోవాడు దృశ్యానందరావు.ఎనిమిదో రూము శివరావుకి సంబంధించిన పనికి మాలిన సామాను దాచే స్టోర్ రూమ్. వీళ్ళలోషా, గంగారామ్, దృశ్యానందం ముగ్గురూ శుంఠత్రయంగా ప్రసిద్ధికెక్కారు.ముగ్గురూ కూడబలుక్కున్నట్లుగా ఆమెను గుచ్చిగుచ్చి చూసేవారు.ఆమె వాళ్ళని గమనించినా ఏమీ అనేదికాదు.దానితో వాళ్ళు ఆమెను పిలిచి సబ్బులు, సిగరెట్లు ఒకటేమిటి ఏదో ఒకటి తెప్పించుకుని చిల్లర దండిగా ముట్టజెబు తుండేవారు.

అలా ఐదారు నెలలు గడిచి పోయింది.రామకోటి వచ్చాక తుంటరి త్రయాన్ని ఒక కన్నేసి గమనించడం మొదలు పెట్టాడు. వాళ్ళు అతగాన్ని లెక్క చేసేవాళ్ళు కాదు. లక్ష్మి రాత్రిళ్ళు శివరావు ఇంటికి రావడం మానేసింది. అనుకోకుండా శివరావు పెళ్ళాం పిల్లలతో పెళ్ళి కెళ్ళాల్సి వచ్చింది. ఆ రోజు శివరావు తల్లి గౌరమ్మను రమ్మని చెప్పింది.ఆమె వంట్లో బాగుండలేక రేపట్నుంచి వస్తాను,ఇవాల్టికి లక్ష్మిని పంపుతానంది. ఆ డ్యూటీ లక్ష్మి మీద పడింది.ఆ విషయం గంగారాం పసిగట్టి ఎంతో ఆనందంతో మిత్రులకు కూడా చెప్పి శ్రవనానందం కలిగించాడు.ఆకాశం ఉరుములతో ఢమరుక శబ్దం చేస్తుంది. శివరావు తల్లి లక్ష్మిని లోపలికొచ్చి పడుకోమంది.ఆమె నా కిలా పడుకోవడమే ఇష్టమంది. అప్పుడే మొదటి ఆట ఇంగ్లీషు మూవీ చూసొచ్చిన మిత్రత్రయం షా, గంగారాం, దృశ్యానందరావు వర్షంలో లైట్‌గా తడిసి అద్దె కొంపలో అడుగు పెట్టారు. తలలు తుడుచుకుని బట్టలు మార్చుకున్నారు. దృశ్యానంద రావుకి చూపింది ఇంగ్లీషు సినిమా రొమాంటిక్ థ్రిల్లరేమో నిద్ర రాక బైటకొచ్చి పిట్టగోడ పట్టుకుని సిగరెట్ కాలుస్తూ వర్షధారల్ని గమనిస్తూ ఉండిపోయాడు. ఆవలి లివింగ్ పె కాస్తంత దూరంగా శివరావు నివశించే పోర్షన్‌లో బయట మంచం మీద లక్ష్మి వళ్ళు తెలియకుండాపడుకొనివుంది.పైట పూర్తిగా పక్కకు తొలిగి పోయింది. కిందా పైనా ఎక్కడా ఏ పోర్షన్లోనూ లైట్లు లేవు తలుపు బిడాయించి గాఢ నిద్రలో వుండి పోయారు.పక్క రూములలో జనం కూడా గురకల్లో తేలిపోతున్నారు. దృశ్యానందం లో కోరిక పడగ విప్పి ఆడసాగింది. షా కూడా ఆనందం దగ్గరకు చేరాడు. ఇద్దరూ ఆ దృశ్యం చూశారు.షా గంగారామ్ ని పిలిచాడు ముగ్గురూ కూడబలుక్కున్నట్లున్నారు,వర్షం కుండపోతగా పడుతూనేఉంది.

ముగ్గురూ లక్ష్మి పడుకున్న మంచం దగ్గరకు నెమ్మదిగా దొంగ పిల్లుల్లా వెళ్ళారు. ఆమె అటు వైపుకు కదిలింది. వర్షం జోరు తగ్గలేదు.ఒకరు నోట్లో గుడ్డలు కూరేశారు, మరొకరు చేతులు, మరొకరు కాళ్ళు పట్టు కొని ఒక గదిలోకి మోసు కు పోయారు, అగది తలుపులు మూసేశారు. ఒకరు ఓణీ లాగారు,మరొకరు మరొకటి అలా ఆమె వస్త్రాలూడ్చి తనివితీరా ముగ్గురూ అనుభవించి తెలతెలవారుతుండగా చేతి నిండా డబ్బులు కుక్కి మంచం దగ్గరకు సాగనం పారు.లక్ష్మి శిలాప్రతిమలా అయిపోయింది.

మూడోనాడు సాయం కాలానికి శివరావు భార్యా పిల్లలతో ఇంటికి తిరిగి వచ్చాడు.లక్ష్మి రెండు రోజులదాకా ఆ ఇంటి ఛాయలకే రాలేక పోయింది.తల్లికి అతి కష్టం మీద తన గోడు చెప్పుకుంది.ఏడ్చింది పాపం గౌరమ్మ మాత్రం ఏం చేయగలదు.శివరావుకి కూడా ఈవిషయం చెప్పి చూసింది. తొందరపడితే మనకే నష్టమని పిల్లకు ఎంత తొందరగా పెళ్ళి చేస్తే అంత మంచిదని సలహా ఇచ్చాడు.గంతకు తగ్గ బొంతను చూసి గౌరమ్మ ఆమూడు ముళ్ళు కూతురికి శివరాం సాయంతో వేయించేసింది. లక్ష్మికి జరిగిన అన్యాయం ఎవరికీ తెలియనివ్వ లేదు. తప్పు చేసిన తోడు దొంగలు తప్పించుకొని తిరగసాగారు. ఒకళ్ళిద్దరు రూము ఖాళీ చేసి గుట్టు చప్పుడు కాకండా పారిపోయారు.



పెళ్ళైన కొద్ది మాసాలకే నెల తప్పింది.నవమాసాలు నిండి పోతుండగా ఆమెను భర్త అనుమానించి వచ్చి చూడ్డం మానేశాడు. గౌరమ్మకు తేని దిగులు పట్టుకుంది.పురుడొచ్చే రోజులొచ్చి శివరావు సలహా మేరకు ఆసుపత్రిలో జాయిన్‌చేశారు లక్ష్మిని. నొప్పులు ప్రారంభమయ్యాయి కానీ సుఖప్రసవం జరక్కుండా ఆమె గంటలతరబడి బాధ పడాల్సి వచ్చింది, డాక్టర్‌చేసిన ఇంక్షన్ల వలన కూడా సుఖప్రసవం జరగలేదు.డాక్టర్ శివరావుకి అనుమానం కలిగి పరీక్ష చేసి శిశువు అడ్డం తిరిగిందని కానుపు కష్టమన్నట్లు తేల్చి చెప్పాడు.ఆపరేషన్ చేసి పిల్లని బయటకు తియ్యాలి ఆలస్యం చేస్తే తల్లి ప్రాణం పోతుంది అని గౌరమ్మతో శివరాం అసలు విషయం తేల్చి చెప్పాడు. లబో దిబో మంటూ మొత్తుకుంది, అందరు దేవుళ్ళకూ మ్రొక్కుకుంది గౌరమ్మ.లక్ష్మికి అతి కషకటం మీద ఆపరేషన్ జరిగింది అయినా ప్రయోజనం లేక పోయింది లక్ష్మి మరణించింది, శిశువు బ్రతికింది. గౌరమ్మ దుఃఖ సాగరంలో మునిగి పోయింది, గుండె చెరువయ్యేలా వలవలా ఏడ్చింది. రానురాను కృంగి కృశించి పోతుంటే నలుగురూ నచ్చజెప్పి ఆమెను ఓదార్చారు. ఆ కారణంగా రానురాను ఆమె గుండె రాయి చేసుకుంది.లక్ష్మి ఆపరేషన్ కోసం చేసిన అప్పు, లక్ష్మికి పుగ్గిన పిల్లా మిగలడం జరిగింది. శివరావే కొంత అప్పు ఇవ్వక్కరలేదు అని అన్నాడు. ఆమె పూర్వంలా తన పాత పనుల్లో లీనమైపోయింది.ఆ పిలంలను పెంచలేక పెంచుకుంటానంటే ఎవరికో ఇచ్చేసింది.


కొడుకు రామారావుని శివరావు భూమీ పుత్రా చూసేటువంటి గుమాస్తా పనిలో పెట్టించింది.దానితో తాత్కాలికంగా ఆమె కొంతలోకొంత ఉపశమనం పొందగలిగింది. రానురాను రామారావు కూడా అదుపాజ్ఞలు లేక దుర్వసనాలకు బానిసై చిత్తం వచ్చినట్లు నడుచుకోసాగాడు.గౌరమ్మ అతగాడి బాధ్యత మరింక మోయగల శక్తి లేక పెళ్ళిచేసి వేరు పెట్టి, నీ సంసారం నువ్వు చూసుకోమంది. కోతికి కొబ్బరి కాయ దొరికినట్లు రామారావు తల్లిని వదిలి పెళ్ళాం బెల్లంగా భావి ంచి వేరే మకాం పెట్టుకున్నాడు.శివరావు తనకు శిస్తు తాలూకూ వసూళ్ళు సరిగా ముట్టక పోవడంతో రామారావుని గుమాస్తాగా తొలగించాడు.మరోచోట లారీ ట్రాన్స్ పోర్ట్‌లో ఉద్యోగం ఇప్పించాడు.

అందులో ఉద్యోగం చేస్తూనే మరో ఆమెతో పరిచయం పెంచుకొని తాళి కట్టిన భార్యను నిర్లక్ష్యం చేయసాగాడు.ముందు భార్య కోర్టుకెక్కింది, గౌరమ్మ కొడుకు విషయంలో కలుగజేసుకోలేదు. తనకి పట్టనట్లు ఊరుకుంది.రామారావు గత్యంతరం లేక ముందు భార్యను ఏలుకోక తప్పలేదు.ఉంపుడు గత్తె తాలూకు వ్యక్తులు రామారావుకి దేహశుద్ధిచేశారు. దానితో కాస్త దారిలో పడ్డాడు. గౌరమ్మ కొడుకు రామారావు ఈదేశంలో పేదతనం శాపం. ఆ కారణంగా గౌరమ్మ, లక్ష్మి, రామారావుల వంటి వాళ్ళ జీవితాలు అనేక మార్పులకు లోనుకావడంలో ఆశ్చ ర్యమేముంది. ఒక వేళ లక్ష్మి లాంటి అభాగ్యురాలు బ్రతికున్నా ఆదరించే వారెవ్వరు.భర్త పోయి గౌరమ్మకి పుట్టెడు దుఃఖం దక్కింది. బిడ్డలకోసం బతుకుదామంటే లక్ష్మి మానభంగానికి గురై బిడ్డని కని బిడ్డని కని తాను చని పోయి తల్లికి కడుపుకోత మిగిల్చింది. ఉన్న కొడుకు కానివాడై, అక్కరకు రానివాడై ఆవేదన మిగిలింది.



# అబ్బురపరిచే నిర్మాణ అద్భుతాలు


ఉత్కంఠభరితమైన సహజ అద్భుతాలు, అవును. , ఈ దేశాన్ని నిజంగా ప్రేమించే వారికి వీటిని చూస్తున్నంత సేపూ తమలో తెలియని తన్మయత్వం, ఏదో పులకింత, ఇది కదా నా భారత దేశం అని గర్వం కచ్చితం. అది ఒక స్మారక చిహ్నం, అయినా ఆలయమైనా, చారిత్రిక కట్టడమైనా, నాటి రాజుల కట్టడాలైనా వాటి ముందు నిలబడి నిలబడి చూస్తుంటే , శూన్యం నుండి గొప్పదాన్ని సృష్టించిన అనుబవం, వాటితో ఈ దేశ ఔన్నత్యాన్ని పెంచేలా మనసులో రేగే భావనలు విశ్లేషణలకు అందనివి. ఇలాంటి మహోన్నతాలు నేటి తరానికి అందించేందుప్రభుత్వాలు పరిరక్షణే మార్గంగా చూడాలనిపించక మానదు. అది సాధ్యమై భవిష్యతరాలు సైతం వీటిని చూస్తున్నట్టు కనిపించే ఊహలే మీకు కొంచెం గర్వంగా అనిపించడం ఖాయం. ఈ క్రమంలోనే మన భారతీయ అద్భుత కట్టడాలలో కొన్నింటి గురించి ప్రస్తావించుకుందాం.



(ఐ.ప్రసాదరావు 6305682733)

ప్రాచీన కాలంలో భారతదేశం చాలాకాలం ప్రపంచానికే అనేక విషయాల్లో కేంద్రంగా ఉండేది. విద్యా, కళలు సాహిత్యం, సంస్కృతి కొన్ని మతాలకు జన్మస్థలంగా వర్ధిల్లింది. ప్రపంచానికే విద్యా కేంద్రంగా"నలంద విశ్వవిద్యాలయం " పేరుగాంచగా, బౌద్ధ మతానికి పుట్టినిల్లుగా భారత్ భాసిల్లింది. ఈ కాలంలోనే అనగా క్రీస్తు శకం 2వ శతాబ్దంలోనే బౌద్ధ మతం ఆధిపత్యంగా ఉన్న సమయంలోనే అనేక కట్టడాలు, నిర్మాణాలకు అంకురార్పణ జరిగింది. ఈ కోవలోనే బౌద్ధ విహారాలు, బౌద్ధ స్థూపాలు నిర్మాణాలు చేపట్టారు. 8వ శతాబ్దం వచ్చేసరికి హిందూ మతం పునరుజ్జీవనం పొందుట, హిందూ మత పాలకులు ఆధీపత్యంలోకి రావడం ద్వారా అద్భుతమైన కట్టడాలు నిర్మాణం ప్రారంభమైంది. రాజస్థాన్ లోని రాజపుత్రులు పలు కొండ కోటలు నిర్మించారు. 11వ శతాబ్దం వచ్చేసరికి ముస్లిం రాజుల దండయాత్రలతో హిందూ రాజులు నిర్మించిన అనేక కట్టడాలు నేలమట్టం చేశారు. ధ్వంసం చేశారు. అయినా నేటికీ అక్కడ అక్కడ ఆనాటి నిర్మాణాలు, దేవాలయాలు మన కళ్ళ ముందు ప్రత్యక్ష సాక్షిలుగా కనపడుతూ అనేక ప్రత్యేకతలు ప్రదర్శిస్తూ మనలను అబ్బురపరుస్తున్నాయి. శిథిలావస్థకు చేరుతున్నా, ఆనాటి కళానైపుణ్యం, వాస్తు, నిర్మాణశైలి, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం, నీటి పారుదల సౌకర్యాలు, ఖగోళ విషయాలు మనలను ఆశ్చర్యపరుస్తోంది.

**(మిగతా 8వ పేజీలో)**



(7వపేజీ తరువాయి)


తదుపరి మనదేశాన్ని పాలించిన మొఘలులు, పోర్చుగీసు, ఫ్రెంచ్ , బ్రిటిష్ వారి పాలనలో నిర్మించిన వివిధ నిర్మాణాలు, కట్టడాలు శతాబ్దాలు గడుస్తున్నా, ప్రకృతి విపత్తులు సంభవించినా నేటికీ అవి సజీవంగా, హుందాగా నిలబడి మనందరినీ ఆకర్షిస్తూ ఆనాటి కళానైపుణ్యానికి, నిర్మాణ కౌశల్యానికి నిదర్శనంగా కనపడుతున్నాయి. 2వ శతాబ్దం నుంచి దాదాపు 18వ శతాబ్దం వరకు మధ్యకాలంలో నిర్మించిన కొన్ని నిర్మాణాలు, దేవాలయాలు గురించి తెలుసుకొనుటకు సమంజసంగా ఉంటుంది..

లిలిలి 1.నలందా విశ్వవిద్యాలయం...క్రీ.శ 5వ శతాబ్దం నుండి 12వ శతాబ్దం వరకు ప్రపంచానికే విద్యా కేంద్రంగా భాసిల్లిన నలందా విశ్వవిద్యాలయం బీహార్ లో నిర్మించారు. సుమారు 10000 పది వేల మంది విద్యార్థులు వివిధ దేశాల నుంచి ఇక్కడికి వచ్చి విద్య అభ్యసించే వారు అని చరిత్ర చెబుతోంది.సుమారు 1000 మంది ఉపాధ్యాయులు పలు అంశాలను బోధించేవారు. చైనా, కొరియా, టిబెట్, సెంట్రల్ ఆసియా నుంచి వచ్చి ఇక్కడ బౌద్ధ మత అంశాలను నేర్చుకునేవారు. గుప్త, పాల రాజులు ఈ విశ్వవిద్యాలయానికి ఎనలేని సేవలు అందించారు. ఇంతమంది ఒకచోట చేరి అభ్యసించడానికి నిర్మించిన నలందా విశ్వవిద్యాలయం ఎంత పెద్దదో ఊహించుకుంటేనే ఆశ్చర్యం కలుగుతుంది. నేటికీ విశ్వవిద్యాలయం శిథిలాలు బీహార్ లో రాజగర్ లో చూడవచ్చు... ఈ విశ్వవిద్యాలయం నిర్మాణ కౌశల్యం ప్రశంసించాలి...

2.. అజంతా - ఎల్లోరా గుహలు... మహారాష్ట్ర లోని ఔరంగాబాద్ లో క్రీ.శ 2వ శతాబ్దంలో నిర్మించిన రాక్ - కట్ పుణ్యక్షేత్రాలు. సుమారు 33 దేవాలయాలు నిర్మించగా, దాదాపు అన్నియు బౌద్ధ మత అంశాలను తెలుపుతాయి. అయితే, 16వ గృహ వద్ద నిర్మించిన శివాలయం " కైలాస దేవాలయం" నేటికీ అందరినీ ఆకట్టుకుంటుంది. బౌద్ధ, జైన, హిందూ మతానికి సంబంధించిన అనేక చిత్రాలు దర్శనమిస్తాయి. ఆనాటి కళానైపుణ్యానికి నిదర్శనంగా కనపడుతున్నాయి. యునెస్కో ప్రపంచ వారసత్వ సంపద ప్రదేశంగా గుర్తించబడింది.. అజంతా చిత్రాలు అబ్బురపరుస్తాయి..

3..." సిర్పూర్" దేవాలయం... ఛత్తీస్గఢ్ రాష్ట్రాంలో 7వ శతాబ్దంలో ఇటుకలతో నిర్మించిన " లక్ష్మణ ఆలయం" నేటికీ మనలను అబ్బురపరుస్తున్నది. ముఖ్యంగా సముద్ర మట్టానికి 30 అడుగుల ఎత్తులో నిర్మించిన ఈ దేవాలయం అనేక ప్రకృతి విపత్తులను తట్టుకుని నేటికీ నిలబడింది. ఎంత నాణ్యతతో నిర్మించా రో....కదా!! వేదిక్ ఆర్కిటెక్చర్ తో నిర్మించినట్లు ఇంజనీర్లు చెబు తున్నారు..1872 కాలంలోనే ఈ దేవాలయం బయట ప్రపంచానికి పరిచయం అవుట గమనార్హం...

4.. ఖజురాహో దేవాలయాలు... మధ్యప్రదేశ్ లో ఉన్న ఈ దేవాలయల శిల్పకళా నైపుణ్యానికి అందరూ ముగ్ధులు కావాల్సిందే. 10, 11 శతాబ్దంలో ఛందేల రాజుల నిర్మించిన ఈ దేవాలయం దేవాలయం నేటికీ ప్రపంచ వ్యాప్తంగా వర్యాటకులను ఆకర్షిస్తుంది. 80కి పైగా ఉండవలసిన శిల్పాలు కాలానుక్రమంలో శిథిలావస్థకు చేరి నేటికీ 20 శిల్పాలు మాత్రమే మెరుగైన



స్థితిలో ఉన్నట్లు తెలుస్తోంది.

5.. లేపాక్షి.... ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురం సమీపంలో ఉన్న లేపాక్షి గ్రానైట్ తో నిర్మించిన ఏకశిలా విగ్రహంగా ప్రఖ్యాత గాంచినది. 16వ శతాబ్దంలో 16 అడుగుల ఎత్తులో నిర్మించినట్లు తెలుస్తోంది. సీతాపహరణం సమయంలో రావణుడిని అడ్డగించి తన ప్రాణాలను పణంగా పెట్టిన పక్షిగా " జటాయువు" గా పురాణ కథనంలో పేరుపొందింది. శ్రీరాముడు దర్శించి " లే పక్షి" అనే మాట కూడా అన్నట్లు తెలుస్తోంది.

6... వీరభద్రస్వామి ఆలయం... ఆంధ్రప్రదేశ్ లో లేపాక్షి లోనే నిర్మించిన వీరభద్రస్వామి ఆలయం ఆనాటి కళానైపుణ్యానికి నిదర్శనంగా శతాబ్దాలుగా పేరుగాంచింది. ముఖ్యంగా " వేలాడే స్తంభం" ఈ దేవాలయంలోని ప్రత్యేకత.ఈనాటికి అంతుబట్టని రహస్యం. 16వ శతాబ్దంలో నిర్మించిన ఈ దేవాలయం నేటికీ ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. ప్రసిద్ధి శివాలయంగా విరాజిల్లుతోంది.



7..సూర్య దేవాలయం.. ఒడిశా లోని భువనేశ్వర్ కు దగ్గరలో ఉన్న సూర్య దేవాలయం ప్రపంచ ప్రసిద్ధిగాంచినది. కోణార్క్ దేవాలయం అంటే "కొన" అనగా మూల, "అర్క్" సూర్యుడు అని అర్థం.. ఆలయం మొత్తం 24 చక్రాలు పై ఉంటుంది. సూర్య భగవానుడు రథంపై ఉన్నట్లు భావిస్తూ, 7 గుర్రాలు ఈ రథాన్ని లాగుతున్నట్లు నిర్మించిన ఈ దేవాలయం ప్రపంచంలోనే ఒక అద్భుతమైన కట్టడము. అందుచేతనే, యునెస్కో ప్రపంచ వారసత్వ సంపద ప్రదేశంగా గుర్తించబడింది . సుమారు 2 లక్షల టన్నుల రాయిని ఈ దేవాలయం నిర్మాణంలో వాడినట్లు తెలుస్తోంది. ఆనాటి నిర్మాణ కౌశల్యానికి యావత్ ప్రపంచం అబ్బురపడుతుంది. కైలాస పర్వతాన్ని తీసికొని వచ్చి, ఇక్కడ పెట్టారా అన్నట్లు ఉంటుంది.... ఆకాలంలో డ్రిల్లింగ్, నీటి సరఫరా వ్యవస్థ వంటివి ఈ దేవాలయంలో కనపడుతుంది. ముఖ్యంగా " సూర్య గడియారం, చంద్ర గడియారం" ప్రత్యేకమైనవి. పగలు రాత్రి సమయాలు, కాలాలు స్పష్టంగా తెలియజేస్తూ నిర్మించిన ఈ దేవాలయం ఒక మానవ నిర్మాణ అద్భుతమే... నేడు చాలా వరకూ శిథిలావస్థకు చేరుకుంది... మరికొన్నాళ్లు రక్షించే ఏర్పాటు ప్రభుత్వాలు నేడు అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానంతో చర్యలు తీసుకోవాలి..



8.. హొయా సోమేశ్వర ఆలయం... కర్ణాటక రాష్ట్రంలోని హలిబేడులో ఉన్న శివాలయం హొయశాల రాజుల కాలంలో నిర్మించబడిన అద్భుతమైన దేవాలయం. ఖగోళ విషయాలు, నీటి సరఫరా వ్యవస్థ వంటివి పరిగణనలోకి తీసుకుని నిర్మించారు. 'విషవత్తులు, ఆయనాంతం" వంటివి పరిగణనలోకి తీసుకుని



నిర్మించారు. దేవాలయం లోకి వెలుతురు వచ్చేలా , ధ్వనులు స్పష్టంగా వినపడేలా నిర్మించిన ఈ నిర్మాణం ఆనాటి కళానైపుణ్యానికి నిదర్శనంగా నిలుస్తుంది...

9... హంపి దేవాలయం... కర్ణాటక రాష్ట్రంలోని హంపి దేవాలయం ప్రపంచ ప్రసిద్ధిగాంచినది. ముఖ్యంగా "ఏకశిలా రథం" పేరు పొందింది. విఠల ఆలయం అందరినీ ఆకట్టుకుంటుంది. యునెస్కో ప్రపంచ వారసత్వ సంపద ప్రదేశంగా గుర్తించబడింది.56 రాతి స్తంభాలు రకరకాల ధ్వనులు వినిపిస్తాయి. విజయనగర సామ్రాజ్య కాలంలో 15వ శతాబ్దంలో ఈ దేవాలయం, రథం నిర్మించినట్లు తెలుస్తోంది.

10... రామప్ప దేవాలయం... తెలంగాణ రాష్ట్రంలో వరంగల్లు సమీపంలో ఉన్న శివాలయం రుద్రేశ్వర ఆలయం ఆనాటి కాకతీయ రాజుల దైవ భక్తికి, కళా నైపుణ్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. ఇటీవల కాలంలోనే యునెస్కో ప్రపంచ వారసత్వ సంపద ప్రదేశంగా గుర్తించబడింది. అనేక మంది యాత్రికులు రోజూ ఈ రామప్ప దేవాలయం సందర్శించి ఆధ్యాత్మికతతో పరవశించి పోతారు. ముఖ్యంగా ఈ దేవాలయం లోని కళా నైపుణ్యానికి, శిల్ప సౌందర్యానికి అందరూ ముగ్ధులు కావాల్సిందే... ఏ రకమైన సౌకర్యాలు లేని ఆకాలంలో దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో వివిధ పాలకులు నిర్మించిన కట్టడాలు, దేవాలయాలు నేటికీ సజీవంగా, హుందాగా ఉంటూ ఆనందాన్ని, ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.., మన కళాకారుల పనితీరు, నైపుణ్యాలు, పరిజ్ఞానం, అభివృద్ధి, కళాతృష్ణ , నిర్మాణ కౌశలం సదా ప్రశంసనీయం... మనలో నైపుణ్యాలకు కొదువ లేదు అని రుజువు చేస్తున్నాయి... ఈనాడు ఎంతో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చినా, విద్యుత్ సౌకర్యం ఉన్నా , అరచేతిలో సైంటిఫిక్ నాలెడ్జ్ ఉన్నా నేడు కడుతున్న అనేక నిర్మాణాలు, బ్రిడ్జిలు, ఆనకట్టలు, అపార్ట్మెంట్లు కళ్ళముందే అతి తక్కువ సమయంలో కూలిపోతూ మన నైపుణ్యాలను అవహేళన చేస్తున్నాయి... దీనికి ప్రధాన కారణం అవినీతి. నిబద్ధత లేకపోవడం.. ఇకనైనా సరిచేసుకోవాలి...

ఈ పైన పేర్కొన్న నిర్మాణాలే కాకుండా 18వ శతాబ్దంలో జైపూర్ లో నిర్మించిన జంతర్ మంతర్, ఆగ్రా లో షాజహాన్ నిర్మించిన " తాజ్ మహల్", కలకత్తాలో బ్రిటిష్ వారు నిర్మించిన ఛత్రపతి శివాజీ టెర్మినల్, మైసూర్ మహారాజా ప్యాలెస్, గుజరాత్ లోని రాణీ కా వావ్, అక్షరధామ్ ఆలయం, తమిళనాడు లోని "మధుర మీనాక్షి ఆలయం", ఢిల్లీలోని కుతుబ్ మినార్, ఐరన్ పిల్లర్, హైదరాబాద్ లోని చార్మినార్ ఇలా అనేక నిర్మాణాలు వివిధ వ్యక్తులు, వివిధ కాలాల్లో నిర్మించి, దేశానికి జాతి సంపదగా అందించారు. ఆనాటి కళానైపుణ్యానికి నిదర్శనంగా మన ముందు నిలబెట్టారు... ఇటువంటి నిర్మాణాలను ప్రభుత్వాలు, ప్రజలు సంరక్షించు కోవాలి. వీలును బట్టి అందరూ సందర్శించి, మధురానుభూతి పొందాలి.. భావి తరాలకు "వారసత్వ సంపద" అందించుటయే మన అందరి కర్తవ్యం...




యంగ్ హీరో కార్తికేయ గుమ్మకొండ 'బెదురులంక 2012'తో విజయం అందుకున్నారు. దాని తర్వాత ఆయన నటించిన సినిమా 'భజే వాయు వేగం'. యూవీ కాన్సెప్ట్స్ ప్రొడ్యూస్ చేసిన సినిమా కావడంతో అంచనాలు ఏర్పడ్డాయి. ఐశ్వర్య మీనన్ హీరోయిన్. రాహుల్ టైసన్, తనికెళ్ల భరణి, రవిశంకర్, శరత్ లోహితస్వ కీలకమైన క్యారెక్టర్లు చేశారు. ప్రశాంత్ రెడ్డి చంద్రపు దర్శకత్వం వహించిన ఈ సినిమా ఎలా ఉంది? అనేది రివ్యూలో చదవండి.

**కథ :** వెంకట్ (కార్తికేయ గుమ్మకొండ) తల్లిదండ్రులు అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకుంటారు. అప్పుడు అతని బాధ్యతలు తండ్రి స్నేహితుడు (తనికెళ్ల భరణి) తీసుకుంటారు. కన్న కొడుకు రాజు (రాహుల్ టైసన్)తో సమానంగా పెంచుతారు. వెంకట్‌ను క్రికెటర్ చేయాలని, రాజును మంచి ఉద్యోగంలో చూడాలని... వాళ్ల కోసం పొలంలో కొంత అమ్మి మరీ హైదరాబాద్ పంపిస్తాడు.

తండ్రితో తాము మంచి స్థాయిలో ఉన్నామని చెబుతూ వెంకట్ క్రికెట్ బెట్టింగ్ ఎందుకు చేస్తున్నాడు? ఫైవ్ స్టార్ హోటల్ వాలెట్ పార్కింగ్ డ్రైవర్‌గా రాజు ఎందుకు పని చేస్తున్నాడు? డ్రగ్స్ స్మగ్లింగ్ చేస్తున్నారని వెంకట్, రాజు పేర్లు మీడియాలో ఎందుకు వచ్చారు? వాళ్లిద్దరూ మేయర్ జార్జ్ (శరత్ లోహితస్వ) తమ్ముడు డేవిడ్ (రవిశంకర్) కారును ఎందుకు దొంగిలించారు? ఆ కారులో ఏముంది? నిజంగా వెంకట్, రాజు డ్రగ్స్ స్మగ్లింగ్ చేస్తున్నారా? అసలు నిజం ఏమిటి? చివరకు ఏం తేలింది? అనేది మిగతా సినిమా.

**విశ్లేషణ :**

జయాపజయాలతో సంబంధం లేకుండా కొత్తదనం ఉన్న కథలు, వైవిధ్యమైన కథాంశాలు ఎంపిక చేసుకుంటూ సినిమాలు చేస్తున్నారు కార్తికేయ. ఆయన ఫ్లాప్ సినిమాల్లో కాన్సెప్ట్స్ కూడా డిఫరెంట్ అన్నట్టు ఉంటాయి. 'ఆర్ఎక్స్ 100' నుంచి 'బెదురు లంక 2012' వరకు ఆయన ప్రయాణం వైవిధ్యంగా సాగింది. కానీ, ఫస్ట్ టైమ్ ఆయన కమర్షియల్ కాన్సెప్ట్ తీసుకుని చేసిన సినిమా 'భజే వాయు వేగం'.



'భజే వాయు వేగం' పక్కా కమర్షియల్ ప్యాకేజ్ సినిమా. కథగా చూస్తే... కొత్త కాన్సెప్ట్ కాదు. స్నేహితుడి కుమారుడిని మరొకరు చేరదీసి సొంత కొడుకులా పెంచడం, వేరే ప్రాంతం నుంచి వచ్చిన ఇద్దరు అన్నదమ్ములు సిటీని గుప్పెట్లో పెట్టుకోవడం, ఓ సామాన్యుడు క్రికెట్ బెట్టింగ్ వంటివి బలి కావడం వంటివి ఆల్రెడీ చూసినవే. వీటిని కమర్షియల్ ప్యాకేజీ చేశారు దర్శకుడు ప్రశాంత్ రెడ్డి. కథ, కథలో క్యారెక్టర్లు, హీరో హీరోయిన్ల మధ్య లవ్ ట్రాక్ ఎస్టాబ్లిష్ చేయడానికి టైమ్ తీసుకున్నారు. మెల్లగా ఒక్కొక్క పాత్రను పరిచయం చేస్తూ... ఇంటర్వెల్ దగ్గర ఆసక్తి పెంచారు.

ఇంటర్వెల్ తర్వాత నుంచి 'భజే వాయు వేగం'లో వేగం పెరిగింది. నెక్స్ట్ ఏంటి? అని ప్రేక్షకుడు ఆలోచించేలా కథనం ముందుకు సాగింది. తనికెళ్ల భరణి, శరత్ లోహితస్వ, రవిశంకర్ వంటి స్టార్ కాస్ట్ ఉండటంతో డ్రామా పడింది. కపిల్ కుమార్ అందించిన నేపథ్య సంగీతం ఉత్కంఠ పెంచాయి. యాక్షన్ సీక్వెన్సులు అన్నీ బావున్నాయి. ముఖ్యంగా కార్ ఛేజ్ సీక్వెన్స్ బావుంది. సాధారణ కథను తీసుకుని ట్విస్టులు, టర్నులతో ప్రశాంత్ రెడ్డి డీసెంట్ ఫిల్మ్ తీశారు. ప్రొడక్షన్ వేల్యూస్ బావున్నాయి.

వెంకట్ పాత్రకు కార్తికేయ పర్ఫెక్ట్ ఛాయిస్. క్రికెటర్ అనగానే నమ్మే అథ్లెటిక్ బాడీ అతనికి ఉంది. అలాగే, ఆ పాత్రకు అవసరమైన ఎమో షన్లు చూపించాడు. బ్యాట్ పట్టుకుని యాక్షన్ సీన్ ఇరగదీశాడు. హీరోయిన్ ఐశ్వర్య మీనన్ పాత్ర కథలో పరిమితమే. పాటల్లో, కీలక మలుపుల్లో ఉంది తప్ప ఆమెకు పెద్దగా యాక్టింగ్ చేసే స్కోప్ లేదు. ఐశ్వర్య కంటే రాహుల్ టైసన్, కార్తికేయ మధ్య ఎక్కువ సీన్లు ఉ న్నాయి.రాజు పాత్రలో రాహుల్ టైసన్ ను తప్ప మరొకరిని ఊహించుకోలేం. హీరోతో పాటు ట్రావెల్ అయ్యే క్యారెక్టర్లో బాగా చేశాడు. ఆయన నటన, ఆ డైలాగ్ డెలివరీ సన్నివేశాల్లో ఎమోషన్ ఆడియన్స్ ఫీలయ్యేలా చేశాయి. తనికెళ్ళ భరణి, రవిశంకర్, టెంపర్ వంశీ, ఛత్రపతి శేఖర్ తమ తమ పాత్రలకు న్యాయం చేశారు.

సింపుల్ స్టోరీతో తీసిన కమర్షియల్ ప్యాకేజ్ ఫిల్మ్ 'భజే వాయు వేగం'. కథ కంటే కథనం ఇంప్రెస్ చేస్తుంది. ట్విస్టులు, టర్నులు ఆకట్టుకుంటాయి. కార్తికేయ, రాహుల్ టైసన్, తనికెళ్ళ భరణి డిజప్పాయింట్ చేయలేదు. పక్కా మాస్ మసాలా ఫిలిమ్స్ ఎంజాయ్ చేసే ఆడియన్స్ హ్యాపీగా థియేటర్లకు వెళ్లవచ్చు.

---




సత్య అలియాస్ సత్యభామ(కాజల్)షీ టీమ్ డిపార్ట్‌మెంట్‌లో ఏసీపీగా పని చేస్తుంది. అమ్మాయిలకు ఇబ్బంది కలిగించేవారిని మఫ్టీలో వెళ్లి మరీ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని శిక్ష పడేలా చేస్తుంది. అంతేకాదు షీ సేఫ్ యాప్ ఎలా ఉపయోగించుకోవాలో అవగాహన కల్పిస్తూ..తమకు ఎలాంటి సమస్యలు వచ్చినా,సత్యభామ ఉందనే నమ్మకం మహిళల్లో కలిగించేలా చేస్తుంది. అలా ఓ సారి హసీనా అనే యువతి.. ప్రేమించి పెళ్లి చేసుకున్న తన భర్త యాదు(అనిరుథ్ పవిత్రన్)చిత్రహింసలకు గురి చేస్తున్నాడని సత్యతో చెబుతుంది. యాదుకి సత్య వార్నింగ్ ఇవ్వగా..అదే కోపంతో అతను హసీనాను చంపేసి పారిపోతాడు.

ఎలాగైన అతన్ని పట్టుకొని శిక్షించాలనేది సత్య కోరిక. యాదు కోసం వెతుకుతూనే ఉంటుంది. ఈ క్రమంలో ఓ రోజు హసీనా తమ్ముడు, వైద్యవిద్యార్థి ఇక్బల్(ప్రజ్వల్) మిస్ అవుతాడు. ఈ కేసును సత్య పర్సనల్‌గా తీసుకుంటుంది. పై అధికారులు అడ్డుకున్నా లెక్కచేయకుండా విచారణ చేస్తుంది. ఈ మిస్సింగ్ కేసుకి లోకల్ ఎంపీ కొడుకు రిషి(అంకిత్ కోయా)కి లింక్ ఉందని తెలుస్తుంది. అతన్ని పట్టుకునే క్రమంలో విజయ్, నేహాలు ఇందులో భాగమైనట్లు తెలుస్తుంది. అసలు ఇక్బల్‌ని కిడ్నాప్ చేసిందెవరు? సత్య, విజయ్‌లు ఎవరు? వీరిద్దరు రిషికి ఎలా పరిచయం అయ్యారు? సత్య ఈ కేసును ఎందుకు పర్సనల్‌గా తీసుకుంది? ఇన్వెస్టిగేషన్‌లో ఆమెకు తెలిసిన నిజాలు ఏంటి? ఇంతకీ యాదు దొరికాడా లేదా? దివ్య ఎవరు? ఆమెకి ఇక్బల్‌కి మధ్య ఉన్న సంబంధం ఏంటి? చివరకు ఇక్బల్ మిస్సింగ్ కేసుని సత్య ఎలా ఛేదించింది? భర్త అమరేందర్(నవీన్ చంద్ర)తనకు ఎలా తోడుగా నిలిచాడు? అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

**ఎలా ఉందంటే..**

ఆడియన్స్ ఎక్కువగా ఆసక్తి చూపే జోనర్స్ లో సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ మూవీస్ ఒకటి. కథలో ఇంట్రెస్ట్, సస్పెన్స్ లు, ట్విస్ట్ లు ఉంటే ప్రేక్షకులు ఆ సినిమాను బాగా ఎంజాయ్ చేస్తారు. ఇప్పటికే అలాంటి సినిమాలు చాలా వచ్చాయి. 'సత్యభామ' కూడా అదే జోనర్‌లో తెరకెక్కిన మూవీ. అయితే ఇప్పటివరకు వచ్చిన క్రైమ్ థ్రిల్లర్ సినిమాలకు భిన్నంగా ఈ సినిమా కథనం సాగుతుంది. సాధారణంగా సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ సినిమాల్లో ఓ హత్య జరగడం.. ఆ హత్య ఎవరు చేశారనేది తెలియకపోవడం..దాన్ని ఛేదించే క్రమంలో పోలిసులకు(హీరో/హీరోయిన్) కొన్ని నిజాలు తెలియడం.. క్లైమాక్స్‌లో ఊహించని ట్విస్ట్ ఉంటుంది. కానీ సత్యభామలో హత్య ఎవరు చేశారనేది ముందే తెలుస్తుంది. అతన్ని పట్టుకోవడమే హీరోయిన్ పని. ఈ సినిమా కథ పాతదే కానీ, హీరోయిన్ అలాంటి పాత్ర చేయడం..కథనం సస్పెన్స్‌తో పాటు ఎమోషనల్‌గా సాగడంతో కొత్తగా అనిపిస్తుంది.

'కాళికా దేవి కోపం...సీతాదేవి శాంతం'అంటూ సినిమా ప్రారంభంలోనే హీరోతో ఓ డైలాగ్ చెప్పించి, సత్యభామ పాత్ర ఎలా ఉంటుందో మొదట్లోనే క్లారిటీ ఇచ్చాడు దర్శకుడు. ఆమె పవర్‌ఫుల్ పోలీసు ఆఫీసర్ అనే చేప్పేలా ఎంట్రీ సీన్ ఉంటుంది. ఆ తర్వాత ఆమె పర్సనల్ లైఫ్ గురించి చూపించి.. హసీనా హత్యతో అసలు కథలోకి వెళ్లాడు. యాదుని వెతికే క్రమంలో వచ్చే సన్నివేశాలు రొటీన్‌గా ఉండడంతో కథనం నెమ్మదిగా సాగుతుందనే ఫీలింగ్ కలుగుతుంది.

అలాగే మధ్య మధ్యలో వచ్చే ఉపకథలు ఆకట్టుకున్నా.. మెయిన్ స్టోరీని పక్కదారి పట్టిస్తాయి. షీ సేఫ్ యాప్ ప్రాధాన్యత గురించే తెలియజేసే సన్నివేశాలు ఆకట్టుకోవడంతో పాటు ఆలోచింపజేస్తాయి. సెకండాఫ్‌లో కథనం ఆసక్తికరంగా సాగుతుంది. క్లైమాక్స్‌లో వచ్చే ట్విస్ట్ ఊహించలేరు. ఆ పాత్ర చెప్పే ఫ్లాష్‌బ్యాక్ స్టోరీ కూడా ఆకట్టుకుంటుంది. అయితే కథలో అనేక పాత్రలు ఉండడం, అవసరం లేకున్నా కొన్ని ఉప కథలను జోడించడం కన్ఫ్యూజన్ క్రియేట్ చేస్తుంది. కథను ఇంకాస్త బలంగా రాసుకొని, ఇంకాస్త ఆసక్తికరంగా తెరకెక్కించి ఉంటే సినిమా ఫలితం మరోలా ఉండేది.

**ఎవరెలా చేశారంటే..**

ఇన్నాళ్లు గ్లామర్ పాత్రలకే పరిమితమైన కాజల్..తొలిసారి ఫీమేల్ ఓరియెంటెడ్ ఫిల్మ్‌లో నటించింది. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఒక అమ్మాయికి సాయం చేసే పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ సత్యభామ పాత్రలో ఆమె ఒదిగిపోయింది. యాక్షన్ సన్నివేశాల్లో అదరగొట్టేసింది. సినిమా మొత్తం తన భుజాన వేసుకొని నడిపించింది. ఈ సినిమా కోసం ఆమె పడిన కష్టం తెరపై కనిచించింది. కాజల్‌లోని మరో యాంగిల్‌ని ఈ మూవీలో చూస్తారు. ఇక సత్యభామ భర్త, రచయిత అమరేందర్‌గా నవీన్ చంద్ర తన పాత్ర పరిధిమేర చక్కగా నటించాడు. ఇక్బల్‌గా ప్రజ్వల్ యాద్మ బాగా చేశాడు. ప్రకాశ్‌రాజ్, హర్షవర్ధన్, నాగినీడు పాత్రలు తెరపై కనిపించేది చాలా తక్కువ సమయే అయినా..ఉన్నంతగా బాగానే నటించారు. అయితే కాజల్ పాత్రకే ఎక్కువ ప్రాధాన్యత ఉండడంతో.. సినిమాలోని ఇతర పాత్రలు ఏవీ మనకు గుర్తిండిపోలేవు. సాంకేతికపరంగా సినిమా చాలా బాగుంది. శశికిరణ్ తిక్క స్క్రీన్‌ప్లే సినిమాకు కొత్తదనం తెచ్చిపెట్టింది. శ్రీచరణ్ పాకాల నేపథ్య సంగీతం పెద్ద అసెట్. సినిమాటోగ్రఫీ, ఎడిటింగ్ పర్వాలేదు. నిర్మాణ విలువలు సినిమా స్థాయికి తగ్గట్లు ఉన్నతంగా ఉన్నాయి.

# కథల సంచి బాలసారస్వతం...

పుస్తకాలు... మనందరి నేస్తాలు. పుస్తకం మస్తిస్కాన్ని పదును పెట్టే ఆయుధం. పుస్తకం మన తోడుంటే పదిమంది స్నేహితులు మన వెంట ఉన్నట్టే. అందుకే కందుకూరి వీరేశలింగం పంతులు పుస్తక ప్రాధాన్యాన్ని నొక్కి చెబుతూ "చినిగిన చొక్కా అయినా తొడుక్కో కానీ ఒక మంచి పుస్తకం కొనుక్కో"" అన్నారు. పుస్తకం హస్త భూషణం అంటారు. పుస్తకం చేతిలో ఉంటే విజ్ఞానం తోడున్నట్లే. ఇట్లా చెప్పుకుంటూ పోతే పుస్తకం యొక్క ప్రాధాన్యత ఎంతటిదో తెల్వంది కాదు. పుస్తకం అమ్మ వంటిది. చదివితే కమ్మగుంటది . ప్రతి పదం, ప్రతి వాక్యం భవితకు బాటవుతుంది.ఇంతటి నేపథ్యం కలిగిన పుస్తకం యొక్క ప్రాధాన్యత రోజురోజుకు పెరుగుతూనే ఉంది. వందల కొద్ది కొత్త పుస్తకాలు మార్కెట్లోకి వస్తూనే ఉన్నాయి. ఈ పరంపర సాహిత్యం రంగంలో జోర్దార్ గా కనిపిస్తుంది. కవులు, రచయితలు, సాహిత్య సంస్థలు పుస్తకాలను వెలువరిస్తూనే ఉన్నారు. ఆధునిక యుగములో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెరిగి కంప్యూటర్లు, సెల్ ఫోన్లు వాడుకలోకి వచ్చినంక పిల్లలు పుస్తక పఠనానికి దూరమయ్యారని అపోహ కొంతవరకు ఉంది. అందుచేత వారిలో భాషాభిమానాన్ని సృజనాత్మక రచనాభిరుచిని, నైతిక విలువలను పెంపొందింపజేసి వారిని ఆదర్శ పౌరులుగా తీర్చిదిద్దడం ఈనాటి తక్షణ కర్తవ్యం. ఈ దిశలోనే అటు కవులు రచయితలు, ఇటు సాహిత్య సంస్థలు పుస్తకాల రూపకల్పనకు ఇతోధికంగా కృషి చేస్తూనే ఉన్నారు. ఇటువంటి క్రమంలోనే తెలంగాణ సరస్వత పరిషత్తు బాలల కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా అనేక గ్రంథాలను అందుబాటులోకి తెస్తున్నది. సారస్వత పరిషత్తు స్థాపితమైనప్పటినుండి నేటి వరకు ఈ రకమైన కృషిని అవిరళంగా కొనసాగిస్తున్నది . సమాజ వికాసానికి సహాయపడే సాహిత్యాన్ని అందిస్తున్నది. ఇటీవల కాలంలో సార్వసత పరిషత్తు శాంతా బయోటెక్ సంస్థ అధినేత వరప్రసాదరెడ్డి సౌజన్యంతో పిల్లల కోసం అనేక పుస్తకాలను వెలువరించింది. బాల సాహిత్యానికి సంబంధించి కవులు, రచయితలతో విస్తృతంగా చర్చలు నిర్వహించడంతోపాటు బాలల మూర్తిమత్వ వికాసానికి దోహదం చేసే అద్భుతమైన గ్రంథాలను అందించింది. మే 28,29 రెండు రోజులపాటు బాల సాహిత్య సమ్మేళనం నిర్వహించిన సదస్సులో ఆవిష్కరించిన గ్రంథాలే "బాలసారస్వతం పిల్లల కథలు" . ఇందులో ఐదు విభాగాలుగా పుస్తకాలు ఉన్నాయి. వీటితోపాటు భాషా సాహిత్య వైభవం, ఆరోగ్యం విజ్ఞానం వంటి ప్రాథమిక సమాచారాన్ని తెలియజేసే ఎంతో ఉపయుక్తమైన గ్రంథాలను కూడా వెలువరించింది.

అంతేగాకుండా పదుల సంఖ్యలో వివిధ రచయితల పుస్తకాలు కూడా ఇదే వేదిక మీద నుండి ఆవిష్కరించబడినవి.

"బాలసారస్వతం- పిల్లల కథలు " 1,2,3,4,5 విభాగాలలో మొదటగా పిల్లల కథలు -4 అనేది పిల్లల కోసం పిల్లలే రాసిన 31 కథలు ఉన్నాయి. ప్రతి కథ కూడా పెద్దలు రాసిన తీరుకు ఏవిధంగా తీసిపోవు. చక్కటి వస్తువు తీసుకొని అలతి అలతి పదాలతో పిల్లలు తాము మాట్లాడుకునే భాషలో చక్కగా రాశారు. ఏ కథ కూడా ఒకటి రెండు పేజీలకు మించి ఉండదు. ఇందులో "ముల్లును ముల్లుతోనే" అనే కథను నాగుపల్లి కి చెందిన పదవ తరగతి విద్యార్థి ఎ .సాయి ఎంతో చక్కగా రాశాడు. మిర్యాలగూడ కు సంబంధించిన పి. సబితా "ఎవరు గొప్ప" అనే కథను, "ఆల్ ది బెస్ట్" కథను కే.నవ్య శ్రీ రాయడం జరిగింది. అదేవిధంగా "మారిన దొంగ" కథను జిల్లెల్ల కు చెందిన నేహా, నిజామాబాద్ కు సంబంధించి వి.గాయత్రి "మానవత్వం" కథను ఎంతో అద్భుతంగా రాశారు. ఇట్లా 31 కథలను చక్కటి శీర్షికలతో పెద్దలను సైతం ఆకట్టుకునే విధంగా రాయడం జరిగింది. ఈ కథలన్నీ పుస్తక రూపంలో రావడం పట్ల ఆయా విద్యార్థులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తారు . ముందు ముందు కూడా తమ కలాలకు పదును పెట్టి మరిన్ని కథలు రాసే విధంగా ఈ పుస్తకం దోద పడుతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ పుస్తకమును తమ కళ్ళతో చూసుకున్నాక ఆయా విద్యార్థులు మస్తు ఖుషి పడతారు. జీవితంలో ఎప్పుడూ మర్చిపోనూ లేరు. ఇట్లా ఎంతో మంది రాసిన పిల్లల కథలను సేకరింపజేసి ఒక గ్రంథం రూపంలో రావడానికి సారస్వత పరిషత్తు చేసిన కృషి ఎన్నటికీ మరువలేనిది. ప్రధాన సంపాదకులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, సంపాదకులు డాక్టర్ జె,చెన్నయ్య సంపదక సహకారం అందించిన డాక్టర్ పత్తిపాక మోహన్, గరిపెల్లి అశోక్ కొనసాగించిన నిర్విరామ శ్రమ నిజంగా బాల సాహిత్యంలో చిరస్థాయిగా నిలబడేది. దాన్ని ఎవరు కాదనలేరు. అట్లాగే బాలసారస్వతం 1,2,3,5 పిల్లల కథల స్తకాలలో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న ప్రముఖ బాల సాహితీవేత్తలు, కొంతమంది ఉపాధ్యాయులు రాసిన అద్భుతమైన కథలు చోటు చేసుకున్నవి. వీటిలో 97 కథలు. ఉన్నవి. పిల్లల కథలు ఒకటో విభాగంలో వసుంధర రాసిన "అమ్మ దీవెన", "తాతయ్య నేర్పిన పాఠము" కె.వి లక్ష్మణ్ రావు, బివి పట్నాయక్ "గురుబ్రహ్మ", "పుట్టినరోజు జేజేలు" చెన్నూరు సుదర్శన్, "చదువే రా అన్నిటికి మూలం" కూచించి నాగేంద్ర, "ఆశించని ప్రతిఫలము" కల్లేపల్లి ఏడుకొండలు, "ఎగిరే పిట్ట" ఎన్నవెల్లి రాజమౌళి, "ప్రయత్నిస్తేనే ఫలితం" కే వి సుమలత, "నచ్చిన పని" కన్నెగంటి అనసూయ, "బొమ్మ




బాబోయ్" పుల్లా రామాంజనేయులు, "నాలుగు గుండి గలు" షేక్ అబ్దుల్ హకీమ్ జానీ, "జమీందారు కోపం" పైడిమర్రి రామకృష్ణ , "ఆభరణం "డీకే చదువుల బాబు, "పున్నమి" కాశీ విశ్వనాథం పట్రాయుడు, "జేజమ్మ హారం" వురిమల్ల సునంద, "బహుమానం" ముక్కామల జానకిరామ్ ఇట్లా 24 మంది రచయితల కథలు ఇందులో చోటు చేసుకున్నవి. ప్రతి కథ గురించి ఒక సమీక్ష రాయవచ్చు. కథలోకి లోతుగా వెళ్లలేదు. ఎందుకంటే ప్రతి కథ గురించి లోతుగా వెళ్లాలంటే సమీక్ష సరిపోదు. ప్రతి కథను పాఠకుడు స్వయంగా చదివితే తప్ప తృప్తి పొందలేరు. అట్లాగే పిల్లల కథలు -2 విభాగంలో "విత్తు చెట్టు" శేషారత్నం,"లైక్ -కామెంట్ -షేర్" డాక్టర్ హారిక చెరుకుపల్లి, "ది రోబో" డాక్టర్ ఎం సుగుణ రావు, "నన్ను క్షమించు నాన్న" రామకృష్ణారావు, "ప్రేరణ" ఎన్ విజయలక్ష్మి, "మంచి పనులు" మునిశేఖరరెడ్డి, "సంస్కారం " ఎలమర్తి అనురాధ, "ఉత్తమ శిష్యుడు" దార్ల బుజ్జిబాబు, "బుడత " ఉండ్రాల రాజేశం , "కలిసి ఉంటే కలదు సుఖం " తిరుమల కాంతి కృష్ణ, "నిజాయితీ" దుర్గం బైతి ఇట్లా 24 కథలు ఇందులో చోటు చేసుకున్నవి. ప్రతి కథ పిల్లలతో పాటు పెద్దలు కూడా చదవ దగ్గవే. కాకుంటే కొన్ని కథల నిడివి పెద్దగా ఉన్నవి. పిల్లల స్థాయికి మించినవి కూడా ఉన్నవి. ఆయా ప్రాంతాల యాసకు అనుగుణంగా ఉన్నవి. కొన్ని ప్రాంతాల పిల్లలకు అర్థం కాకపోవచ్చు.

సారస్వత పరిషత్తు వెలువరించిన బాల సరస్వతం మూడు విభాగంలో "గురి" మొలకలపల్లి కోటేశ్వరరావు, "తరిమే కుక్క తస్మాత్ జాగ్రత్త" మాచిరాజు కామేశ్వరరావు, "తొర్రి" జానీ తక్కెడశిల , "గాంధీ చెట్టు" పుప్పాల కృష్ణమూర్తి, "నేర్చుకుంటే లాభం" కంచనపల్లి వెంకట కృష్ణారావు, "పాలు తాగిన గణపతి" డాక్టర్ బెల్లంకొండ నాగేశ్వరరావు, "బొమ్మలు "డాక్టర్ టీ సంపత్ కుమార్, "ఎందుకంటే " ఆకళ్ళ వెంకట సుబ్బలక్ష్మి, "మొక్కల గోపయ్య" సంగనభట్ల చిన్న రామకిష్టయ్య, "జై జవాన్ జై కిసాన్" బెహరా ఉమామహేశ్వరరావు, "చెట్టు మాట్లాడింది" డాక్టర్ వి ఆర్ శర్మ, "స్ఫూర్తి "యు. విజయ శేఖర్ రెడ్డి, "బుద్ధి తెచ్చుకున్న భూమయ్య" గుడి పూడి రాధిక రాణి, ఇట్లా 24 కథలు దీనిలో చోటు చేసుకున్నాయి. ఇందులోని ప్రతి కథ కూడా పిల్లలు ఆకర్షించేవిగా ఉన్నాయి . అయితే కొన్ని కథలు మాత్రం గతంలో పత్రికల్లో వచ్చినవే అవడం కొంత నిరాశపరిచేవే.

అలాగే బాలసారస్వతం పిల్లల కథలు- 5 భాగం గ్రంథంలో 25 కథలు చోటు చేసుకున్నవి. డాక్టర్ సిరి రాసిన "ప్రవర్తన", చొక్కాపు వెంకటరమణ రాసిన "చిట్టి గురువులు", సమ్మెట ఉమాదేవి "మనోరథం", భూపాల్ గారి "ప్రిన్సిపల్ సార్", డాక్టర్ పత్తిపాక మోహన్ గారి "ప్రజ్ఞ", నారం శెట్టి ఉమామహేశ్వరరావు రాసిన "మనోబలం", దాసరి వెంకటరమణ రాసిన "కొత్త స్నేహితుడు", "అమ్మ మాట" బూర్లె నాగేశ్వరరావు, ముంజలూరి కృష్ణకుమారి "సాయం" కథ, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి రాసిన "ఆలోచన", మొర్రి గోపి "గంగిరెద్దు మేళం", వైరాగ్యం ప్రభాకర్ "మారిన సోమరాజు", చంద్ర ప్రతాప్ కంతేటి "మాస్టారు అంటే...", డాక్టర్ అమ్మిన శ్రీనివాసరాజు "అత్తా కోడళ్ళు", బెలగాం భీమేశ్వరరావు "రక్షణ కోటలు", "బేరం" ఆర్ సి కృష్ణస్వామి రాజు, శీలం భద్రయ్య "పెద్దపులి", జే శ్యామల "మా మంచి పిల్లి", రెబ్బ మల్లికార్జున్ "బుద్ధి చెప్పిన చెట్టు", దివాకర్ల "హామీ" కథలు.... ఇట్లా 24 కథలు ఇందులో ఉన్నవి. ఈ పుస్తకంలో ఉన్న కథలన్నిటిని పరిశీలిస్తే కొన్ని పిల్లల స్థాయికి మించి పది పేజీలు దాటినవి. పిల్లలు చదవడానికి అనుగుణంగా లేవు అనేది నా అభిప్రాయం. కథ ఎంత నిడివి తక్కువగా ఉంటే అంత మంచిది. కథలు చదువుతున్నంత సేపు ఇంకా ఇంకా చదవాలి అనిపించాలి. చదివినంక పిల్లల మెదళ్ల లో నిలబడాలి. కొంతమంది కొత్తగా రాసిన వారు కూడా ఇందులో ఉన్నారు. ప్రతి కథలో ఏదో ఒక నీతిని రప్పించే ప్రయత్నం చేశారు. ఇవన్నీ పిల్లల కథలు కాబట్టి ప్రతి రచయిత పిల్లల స్థాయికి ఎదిగి రాయాలి. చాలావరకు అలా రాసినవే ఉన్నవి . కాకుంటే కొన్ని కథలు లేవు. పిల్లలు ఇష్ట ఇష్టాలు ఎలా ఉంటాయో తెలుసుకుని కథ ఎలా రాస్తే పిల్లకు శ్రద్ధ ఉంటుందో ఆలోచించి రాస్తే అటువంటి కథలు మాత్రమే నాలుగు రోజులపాటు నిలబడతాయి. ఏదో నా పేరు రావాలి. నా కథకు అందులో చోటు కల్పించబడాలి అనే ఉద్దేశంతో రాస్తే ఆ కథలు పిల్లలకు చేరువ కావు. ఏది ఏమైనప్పటికీ పిల్లల కథలు- బాలసాల స్వతం ఐదు విభాగాలను గనుక పరిశీలిస్తే కొంతమంది పేరుగాంచిన రచయితలు కూడా తమ కథలలో ఉపయోగించిన భాష కానీ, శైలి కానీ పిల్లలు ఆకర్షించే విధంగా లేవు. ఎనబయ్ శాతం కథలు పర్వాలేదు అనిపించే విధంగా ఈ పుస్తకాలలో ఉన్నవి. అయితే ప్రతి కథకు సంబంధిత బొమ్మలు ఉంటే పిల్లలను మరింతగా ఆకర్షించేవి. మొత్తం మీద తెలంగాణ సారస్వత పరిషత్తు"హపొందించిన ఈ ఐదు పిల్లల కథల పుస్తకాలు బాలలకు వరాలని చెప్పవచ్చు. ఇవి ప్రతి పాఠశాల గ్రంథాలయంలో ఉండవలసిన పుస్తకాలు. ఎందుకంటే రెండు తెలుగు రాష్ట్రాల ప్రముఖ బాలసాహితీవేత్తలతో పాటు చేయి తిరిగిన ఉపాధ్యాయుల కథలు ఇందులో రంగరించి రాశిగా పోయబడినవి. ప్రతి పుస్తకానికి అందమైన ముఖచిత్రం వేయబడింది. దుంద్రపల్లి బాబు అందించిన ముఖచిత్రాలు పిల్లలే కాకుండా పెద్దలను సైతం ఆకర్షించే విధంగా ఉన్నవి. ప్రతి పుస్తకం 90 పేజీలకు మించకుండా పిల్లలు సులువుగా ఉపయోగించే తీరులో ఉన్నవి. ప్రతి పుస్తకం ధర 80 రూపాయల గా నిర్ణయించారు. బాల సాహిత్య సమ్మేళనానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి సారస్వత పరిషత్తు వారు ఈ పుస్తకాలను ఉచితంగా అందజేయడం ముదావాహము. బాల సారస్వతం పిల్లల కథల పుస్తకాల రూపకల్పనకు కృషిచేసిన తెలంగాణ సారస్వత పరిషత్ కు, గరిపెల్లి అశోక్, డాక్టర్ పత్తిపాక మోహన్, మరియు గౌరవ సలహా మండలి సభ్యులు చొక్కాపు వెంకట రమణ, పోతుల నారాయణ, యాదా నారాయణ, డాక్టర్ భూపాల్, డాక్టర్ దాసరి వెంకటరమణ, డాక్టర్ వి ఆర్ శర్మ, సుధామ , వేదాంత సూరి, డాక్టర్ సిరి, డాక్టర్ అమరవాది నీరజ, పైడిమర్రి గిరిజ, పైడిమర్రి రామకృష్ణ చక్కటి డిజైనింగ్ చేసిన టి నవీన్, పరిషత్ సిబ్బంది ముఖ్యంగా గోపాల్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు. తమ తమ రచనలు అందించిన బాల సాహితీవేత్తలకు,తెలుగు ఉపాధ్యాయులకు హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ పుస్తకాలు బాలల లోకంలో సంచరించాలని కోరుకుందాం.

**కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి**
సెల్ : 9441561655

## శౌచం (కథ )

' శ్రావణి నువ్వు తాగేసిన మజ్జిగ గ్లాసు కడిగేసి వెళ్ళు. "

సణుకుంటూ తాను తాగేసిన గ్లాసు పైపైనే తొలిపేసి స్కూలుకు టైమ్ అయిపోతుందని వడివడిగా అడుగులు వేసుకుంటూ వెళ్ళిపోయింది శ్రావణి.

శ్రావణి అమ్మ శాంతమ్మ చాలా శుభ్రత పాటించే వ్యక్తి. ఆ మాట కొస్తే శ్రావణి నాన్న గంగరాజు, తమ్ముడు సీతారామరాజు అందరూ స్వచ్ఛత అంటే చెవి కోసుకునే రకం. ఆయింట్లో శ్రావణి తప్ప పుట్టింది అంటారు ఆకుటుంబం గురించి తెలిసినవాళ్లు. సాయంత్రం స్కూలునుంచి ఇంటికి వచ్చాక సీతారామం తెలుగు టెక్ట్స్ లో వచ్చిన ,శౌచం గురించి తన తండ్రిని అడిగాడు శ్రావణి పెరటిలో ఆడుకుంటూ ఒక చెవి ఇటు పడేసింది. శాంతమ్మ దొండ్లో ఆరేసిన బట్టలు తీస్తుంది. కొడుకు సందేహం తీర్చటానికి తండ్రి గొంతుకిప్పాడు

" శౌచం అంటే శుభ్రత అని అర్థం. మనకు బాహ్యంగా కన్పడేది పరిశుభ్రత. అంతరంగికంగా కన్పడేది మాత్రం పవిత్రత. పరిశుభ్రత, పవిత్రత రెండూ కలిస్తే శౌచం అవుతుంది రా బడుదాయ్".

"అమ్మో దీనిలో ఇంత అర్థం ఉం దా!"

"వెరీ ఇంటరెస్టింగ్ దీని గురించి కాస్త లోతుగా తెలిసి కోవాలని వుందినాకు.నాన్న నాన్న చెప్పావా ప్లిజ్ ". "సరే తెలిసి కోవాలన్న జిజ్ఞాస నీకుంటే చెప్పడానికి నాకేమి అభ్యంతరం ఉంటుంది? వినుమరి" అంటూ చెప్పడం ప్రారంభించాడు

" పరిశుభ్రత దైవత్వంతో సమానమన్నారు మన పెద్దలు ఏనాడో . అందుకే కొన్ని నియమాలు గతంలో మన వాళ్ళు పాటించే వారు.రాను రాను అవి కనుమరుగై పోయాయి.అవి ఏమిటంటే బయటకు వెళ్లి వచ్చినపుడు కాళ్ళు, చేతులు, ముఖం కడుక్కోవడం, బట్టలు మార్చుకోవడం చేసేవారు. కరోనా మహమ్మారి వచ్చాక కానీ దీని విలువ మాతరానికి, మీతరానికి తెలిసి రాలేదు కథ రా "అన్నాడు. ఎప్పుడు వచ్చిరో కానీ శ్రావణి, శాంతమ్మ కూడా గంగరాజు చెప్పే విషయాలు కుతూహలం కలగటంతో వారిద్దరు కూడా వాళ్ల తో పాటు నిమగ్న మై పోయారు. " నాన్న పెద్దలు చెప్పేవి,పాటించేవి శాదస్తం కాదా" అడిగింది శ్రావణి.

"నీలాంటి మిడిమిడి జ్ఞానం ఉన్నవాళ్ళందరికి అలాగే అనిపిస్తుంది"అంది శాంతమ్మ నోరుమూసుకుని నాన్న చెప్పే విశేషాలు తెలుసుకో ".

"అలాగే అమ్మా ". అంది శ్రావణి.

"అయ్యో రామా ఈ కబుర్లో పడి మీ టీ సంగతి మరచి పొయ్యాను. ఉండండి టీ తాగేసి మిగతా విషయాలు చెబుదురు గానీ" అంటూ వంటింట్లోకి వెళ్ళింది శాంతమ్మ.

టీ తెచ్చిచ్చింది.టీ త్రాగాడు" మన సంస్కృతి సంప్రదాయాల గురించి కొన్ని విషయాలు చెబుతాను."

"స్నానం చేసి అన్నం వండడం, వడ్డించడం, తినడం యివన్నీ మన సంస్కృతిలో భాగాలే. నాడు మన పెద్దలు వంట చేస్తూ భగవంతుణ్ణి కీర్తిస్తూ వంట చేసేవారు. ఆ తరహా ఆహారంలో శుచి, శుభ్రత, పవిత్రత వుంటాయిని నమ్మేవారు.మనసును కూడా పవిత్రంగా వుంచుకోవాలి. చెడు భావనలను మనసులోకి రానీయకూడదు. వీటితో బాటు అర్థ శౌచం చాలా ముఖ్యమైనది అంటారు.మనం సంపాదిస్తున్న ధనం కూడా నీతి నిజాయితీలతో కూడినదై వుండాలంట.మన పురాణాల్లో కెలితే ధర్మదేవతకున్న నాలుగుపాదాల్లో శౌచం ఒకటని ధర్మరాజు చెప్పాడు. మనం ఆ పాదాన్నే గట్టిగా పట్టుకుని మనల్ని మనం కాపాడుకోవాలి. శౌచం అంటే శుభ్రంగా వుండడం. శరీరాన్ని, మనసును, చుట్టూ ఉన్న సమాజాన్ని అన్నిటిని పరిశుభ్రంగా వుంచుకోవడం. ఇది అనారోగ్యాన్ని నిరోధించే ఉత్తమోత్తమ సాధనం.ముఖ్యంగా గుర్తించి కోవలసింది ప్రతీ వ్యక్తికి వ్యక్తిగత శౌచం చాలా అవసరం . శౌచం అంటే పరిశుభ్రత, స్వచ్ఛత అని తెలుసుకున్నాం.ఇది బాహ్యశౌచం గా చెప్పవచ్చు. అంతర్శౌచం అని మరొకటి వుంది. బాహ్య ఇంద్రియాల పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత బాహ్య శౌచం. అంతరింద్రిమైన మనసులోని కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలనే వికారాలను తొలగించుకోవడం అంతర్శౌచం. ఆధ్యాత్మిక ఉన్నతికి శౌచం, అందులోనూ అంతర్శౌచం అత్యంత ముఖ్యం అని చెబుతారు.

శౌచం అంటే శుభ్రంగా వుండడమే కాదు శరీరాన్ని, మనసును, చుట్టూ ఉన్న సమాజాన్ని అన్నిటిని పరిశుభ్రంగా వుంచుకోవడం. ఈ ధర్మాన్ని అందరూ గ్రహిస్తే మనం సరి కొత్త నవ సమాజాన్ని చూడొచ్చు. ఏమంటారు?" అన్నాడు.

"ఇంకో విషయం.సమాజం బాగుండాలి. అందులో నేనుండాలి అనుకోవాలి "

"ఎవరో వచ్చి ఏదో చేస్తారని ఎదురు చూసేకన్నా మన వంతు ప్రయత్నం మనం చేద్దాం నాన్న అన్నారు" ఇద్దరు పిల్లలు. "అందరూ రండి భోజనాలు చేద్దాం" అంది శాంతమ్మ. భోజనం చేయడానికి ఒక్కొక్కరు ముఖం, కాళ్ళు, చేతులు కడుక్కుని, శుభ్రంగా తుడుచుకుని భోజనానికి అందరూ ఉపక్రమించారు.

**గాదిరాజు రంగరాజు**
**8790122275**

(గమనిక: వ్యక్తిగత జాతకము అనగా వ్యక్తి పుట్టి నపుడు అతని సమయం, స్థలం, జన్మ వివరాలు ఆధారముగా నిర్మించిన జన్మకుండలి ప్రకారము వ్యక్తికి నడుస్తున్న దశలు, అంతర్దశలు ప్రధానము. గోచారం ఫలితాలు చూసుకునేటప్పుడు ప్రధానముగా వ్యక్తిగత జాతకము లోని దశ అంతర్దశలు కూడా కలిపి చూసుకోవాలి. గోచార రీత్యా రాశి ఫలాలు అశుభము గా ఉండి దోషాలు ఉన్నప్పటికీ, జననకాల దశ ఫలములు శుభము గా ఉంటే రాశి ప్రస్తుత అశుభ ఫలితాలు స్వల్పంగానే ఉంటాయి. చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభ ఫలితాలు పొందగలరు)


నిర్వహణ :
స్వర్ణకంకణ సన్మానిత,
జ్యోతిష్య చూడామణి,
జ్యోతిర్వాస్తు ప్రజ్ఞా విశారద
డా॥ఈడ్పుగంటి పద్మజారాణి



91 9849250852,
91 7506976164
padma.suryapaper@gmail.com


## వారఫలాలు 02-2 -2020 నుండి 08-02 -2020

### మేష రాశి



**అశ్విని 1,2,3,4 పాదములు , భరణి 1,2,3,4 పాదములు కృత్తిక 1వ పాదము**

వారం ప్రారంభంలో క్రీడలలో అభిరుచి పెరుగుతుంది. ఘర్ష ణ మనశ్శాంతి తగ్గుదల. వాహనాల నడిపేవారు తగిన శ్రద్ధ తీసుకోవాలి. వృత్తి పరంగా దూర ప్రదేశాలలో నూతన అవకాశాలు. మిత్రులు సహకరిస్తారు. భూమి మొదలైన వాటి మీద పెట్టుబడుల కోసం ఆలోచనలు చేస్తారు. నూతన వ్యక్తులను నమ్మి నిర్ణయాలు తీసుకోవద్దు. అమ్మకం కొనుగోలు విషయాలలో ఆచితూచి వ్యవహరించాలి. వారం మధ్యలో తోబుట్టువులు సహకారం, దూర ప్రయాణాలు లభిస్తాయి. సంతానం విద్యాపరంగా కొత్త నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు వెళ్ళడానికి ప్రయత్నాలు చేస్తారు. విద్యార్థులకి కోరుకున్నచోట సీటుకి అవకాశాలు. వారం చివరిలో జీవిత భాగస్వామికి వృత్తిపరమైన మార్పులు,


### వృషభరాశి



**కృత్తిక 2,3,4 పాదములు ,రోహిణి 1,2,3,4 పాదములు మృగశిర 1,2 పాదములు**

వారం ప్రారంభంలో మాటల వల్ల అపార్థం రాకుండా జాగ్రత్త వహించాలి కుటుంబ వ్యక్తుల మధ్య వాతావరణం ఘర్షణాత్మకంగా ఉంటుంది. ఖర్చులు కొంత అధికంగానే ఉండొచ్చు. వృత్తికి సంబంధించిన విషయాలలో మిత్రుల సహకారం, సలహా సంప్రదింపులు. కమ్యూనికేషన్ బాగుంటుంది. రచయితలకు జర్నలిస్టులకు కొంత గుర్తింపు. వృత్తిపరమైన ఆదాయాన్ని అందుకుంటారు. నూతన పరిచయాలు. మధ్యవర్తిత్వం వహించడం జాగ్రత్తలు తీసుకోవాలి. దగ్గర ప్రయాణాలు. వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. వారం చివరిలో విద్యార్థులకు కొంత శ్రమ మీద అనుకూలం. తల్లితండ్రులు తగినట్లుగా సహకరిస్తారు. ఆర్థిక విషయాలలో కొంత మెరుగు.


### మిధున రాశి



**మృగశిర 3,4 పాదములు, ఆరుద్ర 1,2,3,4 పాదములు పునర్వసు 1,2,3 పాదములు**

వారం ప్రారంభంలో విదేశాలలో ఉండే సంతానం సహకరిస్తారు. స్వ విషయాల మీద శ్రద్ధ అధికంగా తీసుకుంటారు. స్వార్థపూరిత ఆలోచన లేకుండా ఇతరులకు సలహాలు ఇవ్వడం వల్ల మీ గౌరవం అధికము అవుతుంది. కుటుంబ వాతావరణం బావుంటుంది. అయినప్పటికీ మాటల వల్ల అపార్థాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలిఆత్మ విశ్వాసం పెరుగుతుంది.మీ తండ్రి గారికి గౌరవం కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయి. వారి సహకారం మీకు అందుతుంది. దీర్ఘకాలికి పెట్టుబడుల కొరకు ఆలోచనలు చేస్తారు, సోదరు వర్గంతో ఘర్షణ రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి, గవర్న మెంట్ వృత్తులలో ఉండే వారికి ఉన్నత అధికారులతో చర్చలు సంప్రదింపులు ఆశాజనకంగా ఉంటాయి.


### కర్కాటక రాశి



**పునర్వసు 4వ పాదము పుష్యమి 1,2,3,4 పాదములు ఆశ్లేష 1,2,3,4 పాదములు**

వారం ప్రారంభంలో, కుటుంబ అవసరాలకి, ప్రయాణ సంబంధ కొత్త వస్తువులు కొనడానికి కొరకు వెచ్చిస్తారు. వ్యక్తిగత శ్రద్ధ కొరకు, విషయాలకై ఆలోచనలు చేస్తారు .దూర ప్రదేశ ఆత్మీయుల కోసం ఖర్చులు అధికంగా ఉంటాయి. తల్లిని సంప్రదిస్తారు. బంధువులను కలుస్తారు. ఉద్వేగాలని అదుపు చేసుకోవాలి. వారం మధ్యలో విద్యార్థులకు అనుకూలం, ఉన్నత విద్యకి ప్రయత్నం చేసే వారికి అవకాశాలు, ఆరోగ్యం శ్రద్ధ అవసరం, ఆకస్మిక ఖర్చులు, దూర ప్రయాణాలు పెద్దలని గురువుల్ని కలవడం, నూతన అంశాలను తెలుసుకుంటారు. విరాళాలు ఇస్తారు. ఆధ్యాత్మిక ప్రదేశాలను, భాగస్వామితో కలిసి సందర్శిస్తారు.


### సింహ రాశి



**మఖ 1,2,3,4 పాదములు, పుబ్బ 1,2,3,4 పాదములు ఉత్తర 1వ పాదము**

ఈ రాశి వారికి వారం ప్రారంభంలోఆకస్మిక ధన లాభం, ఆరోగ్యం బాగుంటుంది, ఆత్మీయుల సహకారం. దగ్గర ప్రయాణాలు ఆనందాన్ని కలిగిస్తాయి. సంతానం అభివృద్ధికరంగా ఉంటుంది. సోదరులు సహకరిస్తారు. జర్నలిస్టులకు బాగుంటుంది. వ్రాతలకు తగిన గుర్తింపు గౌరవం లభిస్తుంది. ఎదురుచూస్తున్న ఒక ఆహ్వానాన్ని అందుకుంటారు. కమ్యూనికేషన్ వల్ల లాభం ఉంటుంది. ఇతర దేశంలో ఉండే మిత్రుల వల్ల లాభదాయకంగా ఉంటుంది. ప్రయాణాలు బాగుంటాయి. వారం మధ్యలో భాగస్వామ్య వ్యవహారాలలో కొంత చికాకులు మానసిక ఆందోళన, . కుటుంబ అంశాలలో స్నేహితుల సహకారం. వ్యక్తిగత ఆకర్షణ పెరుగుతుంది.

### కన్యా రాశి



**ఉత్తర 2,3,4 పాదములు, హస్త 1,2,3,4 పాదములు చిత్త 1,2 పాదములు**

వారం ప్రారంభంలో కుటుంబంలో వ్యక్తులకి దూర ప్రదేశాలలో వృత్తి కొరకు చేసే ప్రయత్నాలు కొంతవరకు ఫలిస్తాయి. వృత్తి పరంగా ఆదాయ అభివృద్ధి పరంగా ఉంటుంది. వారం మధ్యలో భూమి స్థిరాస్తులకు సంబంధించిన పెట్టిన పెట్టుబడుల మీద ధనాన్ని అందుకుంటారు. కుటుంబ ఆదాయం అభివృద్ధికరంగా ఉంటుంది. వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. పోటీలలో ఆశించిన ఫలితాలు లభిస్తాయి. కుటుంబ వ్యక్తుల సహకారం ఆనందాన్ని కలిగిస్తుంది. వారం చివరిలో వృత్తిలో బాధ్యతలు అధికంగా ఉంటాయి. భాగస్వామ్య వ్యవహారాలలో ఘర్షణాత్మకంగా ఉంటుంది. సంతానానికి విద్యకి సంబంధించి ఆలోచన, వారికి సంబంధించిన పోటీలలో శ్రమతో నెగ్గుతారు. గవర్నమెంట్ టాక్స్ చెల్లిస్తారు.

### తులారాశి



**చిత్త 3,4 పాదములు స్వాతి 1,2,3,4 పాదములు , విశాఖ 1,2,3 పాదములు**

వారం ప్రారంభంలోవ్యక్తిగత గౌరవము శ్రద్ధ పెరుగుతాయి. పుణ్యబలాన్ని పెంచే దుర్గాదేవి పూజలు చేస్తారు. దూర ప్రయాణానికి సంబంధించి ఏర్పాటు చేసుకుంటారు. ఆధ్యాత్మిక క్షేత్ర సందర్శన చేస్తారు. దూర ప్రదేశాల నుంచి వ్యక్తిగత అంశాలకు సంబంధించిన విషయాలలో ఆశించిన విషయాన్ని అందుకుంటారు. వారం మధ్యలో పోటీలలో నెగ్గుతారు వృత్తి కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఊహించని అవకాశాలు ఆనందాన్ని కలిగిస్తాయి. సంతనానికి సంబంధించిన విషయాలు, వారి ఉన్నత విద్యకు సంబంధించిన అంశాలు ఘర్షణాత్మకంగా ఉన్నప్పటికీ ఆశించిన ఫలితాలు అందిస్తాయి. గురువులను సంప్రదిస్తారు. వ్యక్తిగత ఆకర్షణ గౌరవం శ్రద్ధ. ఖర్చులు అధికంగా ఉంటాయి.


### వృశ్చిక రాశి



**విశాఖ 4 పాదము అనురాధ 1,2,3,4 పాదములు, జ్యేష్ట 1,2,3,4 పాదములు**

వారం ప్రారంభంలో ఆరోగ్యానికి సంబంధించి శ్రద్ధ తీసుకుంటారు. అధిక ఖర్చులు, ముఖ్య విషయాలలో, నిర్ణయాలలో ఇబ్బందులు, ప్రయాణాలు వాయిదాలు, చికాకును కలిగిస్తాయి. సంతానానికి నూతన వృత్తికి అవకాశాలు. దూర ప్రదేశంలో ఉండే బంధువులు ఇంటికి వస్తారు. మిత్రులతో కలిసి సమావేశాలు. కొత్త వ్యక్తులతో పరిచయాలు చేసుకునేటప్పుడు ఆచితూచి వ్యవహరించాలి. పెద్దలను సంప్రదిస్తారు. తండ్రికి సంబంధించిన ఖర్చులు అధికంగా ఉన్నప్పటికీ, వారి వ్యక్తిగత గౌరవం అధికంగా ఉంటుంది. సమాజ సేవ చేస్తారు. గృహ వాహన విద్య విషయాలలో కొంతమేర ఖర్చు అధికం. భాగస్వామ్య వ్యవహారాలలో కొత్త నిర్ణయాలు తీసుకుంటారు. వృత్తిపరంగా బాధ్యతలు శ్రమ బడలిక అధికంగా ఉంటాయి.

### ధనస్సు రాశి



**మూల 1,2,3,4 పాదములు పూర్వాషాడ 1,2,3,4 పాదములు ఉత్తరషాడ 1వ పాదము**

వారం ప్రారంభంలో సంఘ సేవ చేస్తారు. భాగస్వామి వ్యవహారాలలో ఒక నిర్ణయానికి వస్తారు. ప్రయాణాలు కొరకు ఆలోచనలు చేస్తారు. స్నేహితులతో లాభ ప్రధముగా నిర్ణయాలు తీసుకుంటారు. గుర్తింపు గౌరవం కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయి విదేశాల నుంచి ఒక వార్త ఆహ్వానాన్ని అందుకుంటారు. భూమికి సంబంధించిన విషయాలలో పెట్టుబడుల నిమిత్తం ఆలోచనలు, తోబుట్టులతో ఘర్షణ రాకుండా జాగ్రత్తలు, తీసుకోవాలి. మిత్రులతో మాటల వల్ల అపార్థాలు రాకుండా ఆచితూచి వ్యవహరించాలి. జీవిత భాగస్వామికి గుర్తింపు గౌరవం. వృత్తిలో మార్పులు. కుటుంబ వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. తండ్రి గారి సహకారం బాగుంటుంది. పెద్దల ఆశీస్సులు దైవారాధన, దూర ప్రయాణాలు, ఆధ్యాత్మిక క్షేత్ర సందర్శన.


### మకర రాశి



**ఉత్తరషాడ 2,3,4 పాదములు, శ్రవణం 1,2,3,4 పాదములు ధనిష్ట 1,2 పాదములు**

వారం ప్రారంభంలోదూర ప్రదేశాలకు ప్రయాణాలు. క్రీడాకారులకు అనుకూలం. మధ్యలో వృత్తిపరంగా భాగస్వామికి అనుకూలంగా ఉంటుంది. కుటుంబ వ్యక్తులతో ఘర్షణ రాకుండా జాగ్రత్త వహించాలి. కొలీగ్స్ తో, మహిళ అధికారులతో విభేదాలు రాకుండా, వృత్తిపరంగా చికాకు లేకుండా, ముందుకు వెళ్లాలి. పోటీలలో నెగ్గుతారు. వృత్తిపరమైన అభివృద్ధి. ముఖ్య విషయాలలో సహాయ సహకారాల కోసం రాజకీయ నాయకులను సంప్రదిస్తారు. సోదరుల సహకారాన్ని కోరుకుంటారు. గృహ వాతావరణం, సంతానం విద్య కొంత చికాకుగా ఉన్నప్పటికీ సమయం స్ఫూర్తిగా అన్నిటిని అధిగమిస్తారు. వారం చివరిలో వృత్తిపరంగా గుర్తింపు గౌరవం. పెద్దల సహకారం.


### కుంభ రాశి



**ధనిష్ట 3,4 పాదములు శతబిషం 1,2,3,4 పాదములు, పూర్వాభాద్ర 1,2,3 పాదములు**

వారం ప్రారంభంలో మీరు చేస్తున్న ఆలోచనలు మీకే వ్యతిరేకంగా అనిపిస్తాయి. దూర ప్రదేశాల్లో ఉండే తండ్రికి సంబంధించిన బంధువుల వైపు నుండి సమాచారాలు సలహాలు చికాకు తెప్పిస్తాయి. కుటుంబ సభ్యులకు సంబంధించి ముఖ్యంగా సంతానపరమైన విద్యా , ఆరోగ్య సంబంధిత ఆందోళన కొంచెం అధికంగా ఉంటుంది. ఇక అశాంతి. ఇమ్యూనిటీ పెంచుకోవాలి ఆరోగ్యం మీద తగిన శ్రద్ధ అవసరము. వృత్తి పరంగా అధిక బాధ్యతలు శ్రమ. నిద్రలేమి. వారం మధ్యలో భాగస్వామ్య వ్యవహారాలు, భాగస్వామికి సంబంధించిన ప్రయాణాలు, సంతాన సంబంధ అంశాలు, వృత్తిపరమైన బాధ్యతలు, వ్యక్తిగత ఆరోగ్యం, రుణాలకు సంబంధించిన విషయాలు, ఇన్సూరెన్స్ మొదలు పెట్టుబడులకు సంబంధించిన విషయాలు.

### మీనరాశి



**పూర్వాభాద్ర 4 వ పాదము ఉత్తరాబాద్ర 1,2,3,4 పాదములు రేవతి 1,2,3,4 పాదములు**

వారం ప్రారంభంలో బంధువులు వస్తారు. వాహనములను తగిన శ్రద్ధ అవసరము. తల్లి ఆరోగ్యం మీద ప్రత్యేక శ్రద్ధ చూపిస్తారుగృహ వాహన సంబంధ విషయాలలో ఖర్చులు అధికంగా ఉంటాయి. సంతానానికి సంబంధించి విద్య పరంగా ఖర్చులు ఉంటాయి. మీ వద్ద ముందు రుణములు తీసుకున్న వారు చెల్లించడంలో జాప్యం ఉంటుంది. ఆలోచనలు ఘర్షణగా ఉంటాయి. వారం మధ్యలో రోగ నిరోధక శక్తిని పెంచుకుంటారు, దూర ప్రదేశాల నుంచి ఆహ్వానాలను అందుకుంటారు. విద్యార్థులు పోటీలకు సిద్ధమవుతారు. భాగస్వామ్కి వృత్తిపరంగా నూతన అవకాశాల కోసం చేసే ప్రయత్నాలు కొంతవరకు ముందుకు వెళ్తాయి.


రకుల్ ప్రీత్ సింగ్